
S.Ch.V.P.M.R.Govt Degree College
Ganapavaram Eluru District, A.P. 534198 &
DRG Govt. Degree College
Tadepalligudem West Godavari Dt,AP PIN-534166

# తొలకరి




## College E-magazine

## October– 2022

# Cheif Editors

**Dr.P.Nirmala Kumari**

**Dr.M.Syam Bab**

# Editors

**Dr.G.Venkata Ramana**

**Dr.S.Goplaiah**

# Sub Editors

**Peethala Satya**

**Alekhya**

**Sumathi**

**Angel**

**Kirla Pallavi**

**Kakanjali**

**SharonKeerthana**

**Dayamani**

**Jyothi**

**Maheswari**

**Renuka**

**Hemalatha**

**Vijaya Jyothi**

**KanaKanjali**

**Jyotshnasri**

**Siri**

**Harika**

**Ch.Vijaya Jyothi**

## సాహిత్యానికి చేరువ చేద్దాం

చరిత్రలో మనకంటూ ఒక పేజీ ఉండాలి అనే స్ఫూర్తి ఉన్నవాళ్లు సాహిత్యంలో తమకంటూ కొన్ని పేజీలు సృష్టించుకోవడం గొప్ప అదృష్టంగా భావించవచ్చు .మన ముందు తరాల వాళ్ళు సాహిత్యాన్ని గౌరవించుకున్నారు . అందులో ఆనందించారు. ఆస్వాదించారు.అనుభూతి చెందారు.అనుకరించారుకూడానూ.

కొత్త సాహిత్యాన్ని కూడా సృష్టి చేశారు .తెలుగు సాహిత్యానికి గొప్ప పరిణామ క్రమం ఉంది. పద్యం ,గేయం, వచన కవిత ,కథ, నవల ,నాటకం ఇలా అనేక ప్రక్రియలో మనకు మైలురాళ్లుగా నిలవదగిన రచనలు ఉన్నాయి. అయితే ఈ తరం యువత అలాంటి పుస్తకాలకు దూరమైపోతున్నారు .విద్యార్థుల్లో పుస్తక పఠన చైతన్యాన్ని కలిగించవలసిన బాధ్యత భాషను బోధించే అధ్యాపకులు మీద ఉంది .

తరగతి గదుల్లో కేవలం పాఠ్యాంశాలలో ఇచ్చిన అంశాల్ని కాకుండా వాటికి అనుబంధంగా ఒక అధ్యాపకుడిగా మనం ఎన్నో చేర్చదగిన అంశాలుంటాయి .ఒక కవితను పాఠ్యాంశంగా ఇచ్చినప్పుడు ఆ కవితను మాత్రమే బోధించి దానికి సంబంధించిన ప్రశ్నలు జవాబులకు స్పందించడం విద్యార్థుల లక్షణంగా ఉండకూడదు .అధ్యాపకుడు కూడా అలాంటి కవితల్ని ఎన్నుకొని మరికొన్నిటిని విద్యార్థులు ముందుకు చేర్చవలసి ఉంటుంది .

విద్యార్థులని కూడా అందుబాటులో ఉన్న గ్రంథాలయాన్ని సందర్శించి అలాంటి కవితల్ని ప్రాజెక్టు రూపంలో రాసుకు రమ్మని చెప్పవచ్చు. అలాగే తెలుగు సాహిత్యంలో అనేక కథలు ఉన్నాయి. మనం పాఠం చెబుతున్నా ఊరిలో ఓ కథ ఉంటుంది .ఆ ఊరిలో ముందుతరం మనుషులు ఉంటారు. వాళ్ళకి కొన్ని కథలు తెలిసి ఉంటాయి.విద్యార్థులను ఆ ఊరిలో ముందు తరం మనుషుల నుంచి కొన్ని కథలను సేకరించమని చెప్పవచ్చు.అక్కడ మౌఖిక సాహిత్యం దొరికే అవకాశంకూడా ఉంటుంది.గేయాలు ఉంటాయి.జానపద పాటలు ఉంటాయి. సామెతలు ఉంటాయి.నుడికారాలు కూడా ఉంటాయి. ఇలాంటివి వెతికి శోధించి, సాధించి తీసుకురాగలిగిన చైతన్యం విద్యార్థుల్లో కలిగించడం అధ్యాపకుడి నైతిక బాధ్యతగా భావించవచ్చు.

ఒక రచయిత ప్రపంచాన్ని ఎలా చూశాడు? ఎలా సమీపించాడు? అతడు తనకున్న ప్రాపంచిక దృక్పథంతో ఎలాంటి అభిప్రాయం ఏర్పరచుకున్నాడు? అనే అంశాలను ఏదో ఒక రూపంలో సమాజానికి తెలియజేస్తాడు .ఎవరికి వారు సమాజం పట్ల ,జీవితం పట్ల కొన్ని ఆలోచనలు కలిగి ఉంటారు .

కొందరు వాస్తవాలను రాస్తారు. మరి కొందరు ఊహలను జోడిస్తారు. మన ముందున్న సాహిత్యాన్ని చదవడం ద్వారా ఒక చిన్న అలజడి విద్యార్థుల్లో కలుగుతుంది అనడంలో సందేహం లేదు .కనుక మన ముందున్న తక్షణ కర్తవ్యం ఈనాటి విద్యార్థులను సాహిత్యానికి దగ్గర చేయడం .తొలకరి సంచిక ద్వారా ఒక చిన్న ప్రయత్నం చేస్తున్నాం .

అందుకనే మా విద్యార్థులచేత వాళ్ళవాళ్ళ ఆత్మకథల్ని రాయిస్తున్నాము.ఈ ప్రయత్నానికి మీ నుంచి ఓ సానుకూల దృక్పధాన్ని ఆశిస్తున్నాం.

ఇట్లు

సంపాదకులు

## విషయ సూచిక


కవరు పేజీ 1

ఎడిటోరియల్ బోర్డు 2

విషయ సూచిక 3

సాహిత్యానికి చేరువ చేద్దాం 4

Profile of the Principal 5

ఆత్మకథ

ఇదండీ నా కథ J.వెంకటవల్లిక,
బియస్సీ మూడవ సంవత్సరం,ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్-534198 6

ఒక చిన్నారి చిట్టి కథ బియస్సీ మూడవ సంవత్సరం,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్-534198 8

మహాకవి కాళిదాసు పాండిత్యం Ch.విజయ జ్యోతి ,
IIబి.కామ్ GDC గణపవరం , ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ -534198 10

అయ్య బాబోయ్ నా గురించి చెప్పాలా ? వై.కృష్ణ కుమారి
II B.Sc (MPC) GDC గణపవరం, ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ -534198

**కవిత**

బానిస శృం ఖలాలు- డా.మహేందర్ కట్కూరి. 19

**'To Be or Not To Be' Dr.T.Akkiraju**
**GDC GAnapavaram Eluru Dt AP** 21

సాలు సాలుకీ చింతా - అప్పల నాయుడు
పార్వతీ పురం, మన్యం జిల్లాఆంధ్ర ప్రదేశ్. 22

**వ్యాసం**

వాడుక భాషకు వేడుక గూర్చిన గిడుగు-కిలపర్తి దాలి నాయుడు
కవి, రచయిత, విశ్లేషకుడు 23

అతను అతను లాంటి కథకుడే డాక్టర్ సుంకర గోపాల్
DRG ప్రభుత్వ డిగ్రీ కళాశాల తాడేపల్లిగూడెంWG Dt 25

బహుముఖ ప్రజ్ఞాశాలి - అడివి బాపిరాజు
డా.జి వెంకటరావ్ సోషల్ వర్క్ అధ్యాపకులు GDC గణపవరం 27

**కవుల/రచయితల పరిచయం**

కొడవటి గంటి కుటుంబరావు డి దయామణి
బి.కామ్ (CA) రెండవ సంవత్సరం,ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్-534198 29

నాయని సుబ్బారావు మహేశ్వరి
బి.కామ్ (CA) రెండవ సంవత్సరం,ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్-534198 31

**కొటేషన్స్**

డా.జి .వెంకట రమణ తెలుగు శాఖాధ్యక్షులు ,GDC గణపవరం ఏలూరు జిల్లాAP 32




# Principal's Profile

Dr.P.Nirmala Kumari born in Vasanthavada, Eluru DT AP in the Year 1969.Father's Name is Pakalapati Sathya Das and Mothers's Name is ananthamma. Husband's name is Dwarapureddi Srinivasa Rao and children P.Anusha&Satvik.

Educational Qualifications: M.A.Economics from St.Theresa's CollegeFor (w) Autonomous Ph.D. from Archarya Nagarjuna University Guntur Under the guidance of Prof. M.Koteswara Rao Department of Economics

Appointed as Lecturer in 1998 through APPSC in KSN Govt. Degree College for Women, Anathapur and worked there till 2004. Zone –IV

1. NSS .P.O
2. NCC care taker officer (CTO)

Transferred to zone - II GDC Chinthapudi worked till 2012.

1. JKC Co- Ordinator
2. Ambedkar Open University Co- Ordinator passed Departmental fests (EO& GO)
3. Women Empowerment Cell Co- Ordinator worked as Cheif Superintendent for External Exams.

Transferred to GDC Elluru in 2012

1. Career Guidance Cell Co- Ordinator.
2. FAC Prinicipal 2019 -2020

BOS Subject Expert ( Economics )

1. St. Theresa's College For (w) Elluru
2. C.R.R. College ( M) (Autonomous)
3. Govt. Degree College (W ) Guntur
4. ANR Degree College, Gudivada

Acted as Observer, Squad chief for Paper Valuation for Group - I Mains APPSC

Transferred to MGDC Kamavarapukotta in 2021 October

Acted as IQAC Co- Ordinator

Vice – Principal – MGDC Kamavarapukota.

Attended Guest Lectures at CRR (M) Eluru

Rotary Club – Guest Lecture and Felicatation by Rotaract club

Transferred &Promoted as a Principal to S.Ch.VPMR Govt.Degree College Ganapavaram Eluru DT AP on 20th October-2022 and continuing till today.

# ఇదండీ నా కథ

**J.వెంకటవల్లిక, బియస్సీ మూడవ సంవత్సరం,**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం**
**ఏలూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్–534198**

నా పేరు వెంకటవల్లిక. నేను పుట్టిన ఊరు అగ్రహార గోపవరం. మా నాన్నగారి పేరు శ్రీనివాసు, మా అమ్మ గారి పేరు సత్యవతి. నాకు ఇద్దరు అక్కలు . వాళ్ళ పేర్లు షర్మిల, జాన్సీలక్ష్మి. మా నాన్నగారు వ్యవసాయం చేస్తుంటారు. మా అమ్మ, నాన్నగారు ఏ ఒక్కరికి తేడా లేకుండా ముగ్గురిని గారాబంగా పెంచారు.

మా నాన్నగారు మద్యం తాగడం ఒకటే మాకు నచ్చని విషయం. మొదటిసారి మాఅమ్మకు ప్రసవం అయినప్పుడు అబ్బాయి పుట్టాలి అనుకుంటే అమ్మాయి పుట్టింది. ఆలా మరో రెండుసార్లు జరగడంతో ఆ నిరాశతో మధ్యపానం మొదలుపెట్టారు. ముగ్గురు ఆడపిల్లల్ని ఎలా పెంచాలి? అని మా నాన్నగారు ఆలోచిస్తున్నారు మా నానమ్మకు మేము అన్నా మా అమ్మ అన్నా ఇష్టం లేదు.

మా అమ్మ అన్ని పనులు చేస్కుని మమల్ని చూసుకునేది ఎన్ని మాటలన్నా అమ్మ ఓర్చుకునేది మా అమ్మ చాలా తెలివైనది నోటితో లెక్కలు వేసి కరెక్ట్ గా లెక్కలు చెప్పేది. కొంతమంది పాలకేంద్రం పెట్టమన్నారు అలాగే పెట్టింది దానినుంచి వచ్చే డబ్బులతో మా చదువులకు ఉపయోగించేది మా నాన్నగారు పనిచేసిన డబ్బులు మొత్తం తాగుడికే అయిపోయేవి. ఇంట్లోకి సరిగ్గా డబ్బులు ఇచ్చేవారు కాదు నేను మా ఊరి M.P.V. స్కూల్ లో చదువుకున్నాను. మా అమ్మను మా నాన్న తాగేసి వచ్చి కొట్టేవారు. అయినా మా నానమ్మ ఏమి పట్టించుకునేది కాదు. మా బాబాయి మమ్మల్ని వాలా పిల్లలతో సమానంగా చూసుకునేవారు.

ఇంకా మేము చదువుకుంటూ పెద్దవాళ్ళయ్యాము. వేసవి సెలవులకు మా అమ్మమ్మ వాళ్ళ ఊరు వెళ్ళేవాళ్ళం. అక్కడ మావయ్య వాళ్ళు అందరు బాగా చూసుకునేవాళ్ళు. నా స్కూల్లో నేను ఇంకొక అమ్మాయి మాత్రమే ఉండేవాళ్ళం. 6వతరగతికి వచ్చాక ఇంకొక నలుగురు స్నేహితులు పరిచయం అయ్యారు. వాళ్ళు నన్ను వేరుగా చూసిన నేను మాత్రం వాళ్ళను బాగానే చూసేదాన్ని. నేను ఎక్కువ మాట్లాడే దాన్ని కాదు. వాళ్ళు మాట్లాడుతూ ఉండేవాళ్ళు.

మేము 8 వ తరగతిలో ఉన్నప్పుడు ఒక అమ్మాయికి పెళ్లి అయిపోయింది. ఇంకొక అమ్మాయి వేరే ఊరు వెళ్లిపోయింది. ఆలా ఆరుగురం నలుగురు అయ్యాము. మేము పిప్పర Z.P.H. స్కూల్లో 9వ తరగతి జాయిన్ అయ్యాము. ఆలా నేను 10వ తరగతికి వచ్చాక మా మొదటి అక్కకి పెళ్లి కుదిరింది. మా ఇల్లు అంత పెళ్లి పనులతో ఆనందంతో నిండిపోయింది. మా బావ గారు మా ఇంట్లో అడుగు పెట్టాక మాకు బయట ప్రపంచం తెలిసింది. అన్ని కొనిపెట్టేవారు. అక్క పెళ్లికి చేసిన అప్పు ఎలా తీర్చాలి అనుకునేవాల్లము.

నా10 వతరగతి అయిపోయింది. ఇంటర్ జాయిన్ అయ్యాను. ఒక్కోసారి మా అమ్మకు ఆరోగ్యం బాగోదు. అక్క దగ్గర ఉండి చూసుకునేది. తరవాత బాగయ్యింది కానీ ఇంతకు ముందులా పనులు చేయలేకపోతుంది. ఆ తర్వాత నాన్నకు ఆరోగ్యం బాగోలేదు. నాకు నాన్న అంటే చాలా ఇష్టం. డాక్టరు మందు తాగవద్దని గట్టిగ చెప్పారు. అప్పుడు మా నాన్న 6 నెలలు మందు తాగలేదు.

నా ఇంటర్ కూడా అయిపోయింది. ఆ తరవాత కరోనా వచ్చింది. అందరం ఇంట్లోనే ఉన్నాం ఆ తరువాత 2021 లో మా అక్క డిగ్రీ 3 వ సంవత్సరం చదువుతుంది. నేను 1 సంవత్సరంలో జాయిన్ అయ్యాను. కాలేజీ లో

జాయిన్ అయ్యిన 2 నెలలు వెళ్ళాము. మళ్ళీ కరోనా వచ్చింది. లొక్డౌన్పెట్టారు. అప్పుడు ఆన్లైన్ క్లాస్సెస్ లో జరిగేవి ఆలా 3 నెలలు తర్వాత కాలేజి పెట్టారు. 1 SEM ఎగ్జామ్స్ పెట్టారు. మొదటి ఎక్జామ్ బాగా రాశాము. తర్వాత మళ్ళీ కొన్నిరోజులకి 2 sem 1 నెల ఉంది అన్నారు. ఏమి చదవకుండా ఎలా అనుకున్నాం. కానీ అన్ని చదివేసాం బాగానే రాశాము. 2020 జనవరి ఆనందాలు తెచ్చింది. సంక్రాంతికి సెలవలు ఇచ్చారు. దానికి ముందు సంక్రాతి సంబరాలు చేశారు. చాలా సంతోషంగా జరిగాయి.

మా తెలుగు సార్ పెట్టిన కవితల పోటీలో నేనూ పాల్గొన్నాను. నేను ఎపుడు మర్చిపోలేని రోజులు అవి. తర్వాత మా అక్కకు బాబు పుట్టాడు. సెలవలకి అక్క బావగారు వాళ్ళ బాబు వచ్చారు. చాలా ఆనందంగా ఉండేది వాళ్ళు వస్తే. ఈ సంక్రాంతి ఆనందాల్ని తెచ్చింది. మేం ఆనందంగా ఉంటే మా అమ్మ నాన్న చాలా ఆనందిస్తారు.

అమ్మ నాన్న అక్కలు ఇద్దరు సంతోషంగా ఉంటేనే నేను సంతోషంగా ఉంటాను. నా జీవితం మొత్తం వాళ్ళ సంతోషాలు జ్ఞాపకాలతోనే ఉంటుంది. నేను బాగా చదువుకోవాలి. ఉద్యోగం చేసిన డబ్బులతో అప్పులని తీర్చేయాలి. అమ్మ కుట్టు మెషిన్తో వచ్చిన డబ్బులు ఇస్తున్నారు. ఇటువంటి పరిస్థితి ఎవరి రాకూడదని కోరుకుంటున్నాను. అమ్మనాన్నల సంతోషమే నా సంతోషం.

**నా ఆఖరి మాట ఒకటి**

"జీవితంలొ ఎన్ని కష్టాలు వచ్చినా, ఇబ్బందులు వచ్చినా అవేమి పట్టించుకోకుండా ముందుకు అడుగు వేస్తేనే జీవితం బాగుంటుంది "

"కష్టాలు, సుఖాలు,బాధలు, సంతోషాలు అందరికి ఉంటాయి. కానీ వాటిని దాటుకుని ముందుకి వెళ్లడమే జీవితం "

అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ.

**వేమన ఆణిముత్యాలు**

**అన్ని దానములను నన్నదానమె గొప్ప**

**కన్నవారికంటె ఘనులు లేరు**

**ఎన్న గురునికన్న నెక్కువలేదయా**

**విశ్వదాభిరామ వినురవేమ!**

# ఒక చిన్నారి చిట్టి కథ



బేబీ చాందిని, బియస్సీ మూడవ సంవత్సరం
ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం
ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-534198
Mobile: 8179375667

అది 2001వ సంవత్సరం డిసెంబర్ 26 వ తేదీ.సాయంత్రం నుండి వరదరాజపురమనే గ్రామంలో ఒక గర్భిణీ స్త్రీ పురిటి నొప్పులు పడుతూ ఉంది. తెల్లవారితే 27వ తేదీ ఆరోజు గర్భిణీ స్త్రీకి నొప్పులు ఎక్కువ కావడంతో ఆమె తల్లి ఆ గర్భిణీ స్త్రీని పక్కింటి ఆవిడతో గణపవరం ప్రభుత్వ ఆసుపత్రికి పంపి ఆ తల్లి కావాల్సిన వస్తువులను సంచిలో సర్దుకుంది గర్భిణీ స్త్రీ పక్కింటి ఆమె గణపవరం గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అప్పటికీ సరిగ్గా సమయం ఉదయం 6 గంటలు అయ్యింది. ఇంతలో తన తల్లి అక్కడికి చేరుకుంది. ఆసుపత్రి తలుపులు ఇంకా తీయలేదు. 9 గంటలకు గాని ఆసుపత్రి తలుపులు తీయనన్నారు వాచ్మెన్ .ఇంతలో గర్భిణీ స్త్రీకి నొప్పులు ఇంకా ఎక్కువ కావడంతో ఆ స్త్రీ బాధపడడం చూడలేక వాచ్మెన్ తలుపులు తీసి లోపలికి వెళ్ళమన్నారు. వాళ్లను లోపలకు పంపి ఆ వాచ్మెన్ డాక్టర్ అమ్మకు ఫోన్ చేయడానికి బయటకు వెళ్లారు. కొద్దిసేపటికి ఆ వాచ్మెన్ తిరిగివచ్చి ఈరోజు డాక్టర్ అమ్మ సెలవు అంట అని చెప్పారు. ఆ గర్భిణీ స్త్రీకి తన తల్లికి కంగారు ఎక్కువయ్యింది. ఈ లోపు ఆసుపత్రిలో పనిచేసే నర్స్ వచ్చింది. ఆ గర్భిణీ స్త్రీకి పురుడపోసింది. అప్పుడు సమయం ఉదయం 9 గంటలు. సరిగా 9 గంటలకు ఆ గర్భిణి స్త్రీకి ఆడపిల్ల జన్మించింది.

బాగా ఆకలితో ఏడ్చే పిల్లవాడికి బొజ్జ నిండా పాలు పడితే ఎంత ప్రశాంతంగా నిద్రపోతాడు అప్పటివరకు పురిటి నొప్పులతో బాధపడిన ఆ స్త్రీ ప్రసవం అవ్వగానే ఐదు నిమిషాలు ప్రశాంతంగా నిద్రపోయింది. ఐదు నిమిషాల తర్వాత ఆ స్త్రీ కళ్ళు తెరిచి చూసింది నిండు పౌర్ణమి రోజున గోదావరి గట్టున నిలబడి పౌర్ణమి చంద్రుని చూస్తే మనం ఎంత సంతోషపడతామో తన బిడ్డను చూసినప్పుడు ఆ తల్లి అంతకు వెయ్యి ఇంతలు ఎక్కువ సంతోషపడింది. బిడ్డను తీసుకుని ఆ గర్భిణీ స్త్రీ తన తల్లి మధ్యాహ్నం వరదరాజపురం గ్రామంలో తమ ఇంటికి చేరుకున్నారు. అక్కడికి వచ్చారు తన బిడ్డను చూసి ఆ తండ్రి చాలా ఆనందించారు. వీరికి ఈ బిడ్డ రెండో సంతానం మొదట పుట్టిన బిడ్డ ఆడపిల్ల రెండోసారి పుట్టిన బిడ్డ కూడా ఆడపిల్ల అయినా ఆ దంపతులు నిరుత్సాహపడకుండా ఇంటికి ఇంకొక మహాలక్ష్మి వచ్చిందని ఆనందించారు.

ఇప్పటివరకు మీరు చదువుతున్న కథలో పుట్టిన బిడ్డ మరెవరో కాదు అది నేనేనండోయ్. నా పేరు బేబీ చాందిని. కానీ మా ఇంట్లో నన్ను ముద్దుగా 'చందు' అని పిలుస్తారు. మా కుటుంబంలో నలుగురం ఉంటాం. మా నాన్నగారు, మా అమ్మ, అక్క మరియు నేను. మా నాన్న గారి పేరు కాళీ వరప్రసాద్ గారు. మా అమ్మగారి పేరు గౌరీ దేవి. మా అక్క పేరు ఆకాంక్ష. మేమిద్దరం ఆడపిల్లలమైనా మా తల్లిదండ్రులు ఎప్పుడూ కొడుకు లేదని బాధపడలేదు. మా నాన్నగారు ఎప్పుడూ ఒకటి చెబుతారు. ఆడపిల్లకు కాళ్లు కడిగి కన్యాదానం చేయడమనేది ఒక గొప్పవరం. ఆ దేవుడు అమూల్యమైనవరం నాకు రెండుసార్లిచ్చాడు.దానికి చాలా సంతోషపడుతున్నానని ఇప్పటికీ అంటూ ఉంటారు.

మా నాన్నగారు ఒక రైతు.మాది పెదనింద్రకొలను అనే గ్రామం. నేను చిన్నప్పుడు చాలా తెల్లగా బొద్దుగా పుట్టడంతో అందరూ నన్ను ఎత్తుకొని ముద్దాడేవారు. మా ఇంటి చుట్టుపక్కల వారు నన్ను తీసుకువెళ్లి ఆడించేవారు.

మా మేనమామ నన్ను ఎంత గారాబంగా ప్రేమగా చూసుకునేవారు. సాధారణంగా చిన్నపిల్లలందరికీ ఆరు లేదా ఎనిమిదివ నెలలో అన్నప్రాసన చేస్తారు. కానీ నేను మాత్రం మా నాన్నగారు భోజనం చేస్తుంటే పాకుతూ వెళ్లి

ఆ..అంటే తినిపించేశారు. అదే నాకు అన్న ప్రసన. నాకు 11వ నెల వచ్చాక మా కుటుంబ సభ్యులందరు కలిసి చిన్న తిరుపతి తీసుకువెళ్లి నాకు పుట్టు వెంట్రుకలు తీయించారు. తర్వాత తలమీద మూడుసార్లు ఉండ్రాళ్ళను వేసి వాటిని అందరికీ పంచిపెట్టారు.

నా చిన్నప్పుడు నూనె ,నెయ్యి వాటిని గాజుసీసాలో వేసి దాచుకునేవారు. నాకు పాకడం వచ్చాక పాకుతూ వెళ్లికోడిగుడ్లు, నూనె, నెయ్యి సీసాలను పగలగొట్టేసే దాన్ని. చిలిపి చేష్టలతో అల్లరి చేస్తున్న చిన్ని కృష్ణుని తన తల్లి ఎలా కట్టిపడేసిందో అల్లరి చేస్తున్న నన్ను నా తల్లి అలాగే తాడుతోకట్టేసేది .మా నాన్నగారు పొలం నుండి రాగానే కట్టివేసి ఉన్న నన్ను చూచి మా అమ్మని మందలించి, చిన్నపిల్లలు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు అల్లరి చేస్తారు? ఇంకొకసారి ఇలా చేయవద్దని చెప్పి, నన్ను విడిపించి,ఎత్తుకుని బుజ్జగించారు.

నేను ముద్దు ముద్దుగా మాటలు మాట్లాడుతున్నప్పుడు నా మేనమామ నాకు కొన్ని మాటలు నేర్పించారు. వాటిని వింటే మీరు నవ్వకుండా వుండలేరు. అవి ఏమిటంటే ? ఎవరైనా నీ పేరు ఏంటి అని అడిగితే చందు అని నువ్వు ఏం చదువుతున్నావ్ అంటే టెన్త్ అని నీకు ఎన్ని సంవత్సరాలు అంటే రెండని నువ్వు ఎవరి కూతురు అంటే ప్రసాద్గారి అబ్బాయిని చెప్పమని నేర్పించలేదుకానీ! నాకు వచ్చీరాని మాటలతో నా పేరు అందు,నాకు దిందోళ్లు,నేను దెంతు చదువుతున్నాను,నేనుప్రసాదుగారి అబ్బాయిని అని చెప్పేదానిని.నా మాటలు విన్నవాళ్లు మురిసి పోయేవారు.

ఇకపోతే నా విద్య విషయానికి వస్తే నేను మా ఊరిలో ఉన్న సన్షైన్ కాన్వెంట్ LKG,UKG ఒకటో తరగతి చదివాను. ఒకటో తరగతి చదివుతునప్పుడు సెలవులకు మా అమ్మమ్మ గారి ఇంటికి వెళ్ళినప్పుడు నేను మంచం మీద నుండి పడిపోవడం జరిగింది. అప్పుడు నా ఎడమ చేయి భుజం ఎముక విరగడంతో నేను కొన్ని రోజులు బడికి వెళ్ళలేదు. తర్వాత మా ఇంటి పక్క ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉన్న నన్ను రెండవ తరగతిలో చేర్పించారు.2,3,4 తరగతుల్ని నేను అదే బడిలో చదివాను.ఐదో తరగతి తిరిగి మళ్ళీ సన్షైన్ కాన్వెంట్లో చదివాను.ఎందుకంటే రానున్న తరగతుల్లో ఇంగ్లీష్ మీడియం చదవాలి.అందుకు ఇప్పటినుండి అలవాటవుతుందని ఇక్కడ చదివాను.

నేను6,7,8,9,10వ తరగతి వరకు మా ఊరి హైస్కూల్లో నా విద్య కొనసాగించాను. మా స్కూల్లో అన్ని కల్చర్ ప్రోగ్రాములు నిర్వహించేవారు విద్యార్థులు అందరూ అన్ని ప్రోగ్రాముల లో పాల్గొనేవారు నా స్కూల్లో సైన్స్ డే చేసేవారు విద్యార్థులను గ్రూపులుగా విడదీసి ఒక గ్రూపును ఒక్కొక్క టాపిక్ ఇచ్చి ఎక్స్పెరిమెంట్లు చేయమనే వారు నేను తొమ్మిదవ తరగతిలో ఉండగా చేసిన సైన్స్ డే కి స్కూల్ మాత్రమే నాకు మూడవ బహుమతి వచ్చింది.


సైన్స్ మీద పాటలు కనిపెట్టి వాటిని పాడడం అనే ప్రోగ్రామ్ పెట్టారు. నేను సైన్స్ మీద పాటలు కనిపెట్టి పాడడం జరిగింది దానికి నాకు మూడో బహుమతి వచ్చింది ఆ రెండు బహుమతులు తీసుకున్న రోజుఇంకా నాకు గుర్తుంది. నా జీవితాంతం గుర్తుంటుంది కూడా స్కూల్లో వచ్చి మెడల్స్ గిఫ్ట్లు భద్రంగా బీరువాలో దాచుకున్నాను వాటిని చూసినప్పుడు నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయి ఏదేమైనా స్కూల్లో గడిపిన క్షణాలు చాలా మధురంగా ఉంటాయి. అందరికి స్కూల్లో గడిపిన క్షణాలు పెద్దవారు అయ్యాకుండా గుర్తుంటాయి. ఆ మధురమైన క్షణాలను తలుచుకుంటే అందరి పెదవులపై చిన్న చిరునవ్వు వస్తుంది. ఇకపోతే ఆ సమయం రానేవచ్చింది పదవ తరగతి ముగిసింది అందరూ వేరువేరు కళాశాలలో చదువుకుంటారు. ఒక పక్క స్కూలుని , టీచర్లని విడిచిపోవాలి మరోపక్క మన స్నేహితులని విడిచి వెళ్ళాలి. ప్రతి విద్యార్థికి ఇటువంటి సందర్భం ఎదురుపడుతుంది ప్రతి విద్యార్థి చేయవలసిన పని అది స్కూల్ ని విడిచి కాలేజీలో చేరాలి.

నేను గణపవరంలో ఉన్న చాణిక్య జూనియర్ కాలేజీలో చేరాను. తెలియకుండానే రెండు సంవత్సరాలు గడిచిపోయాయి.చాణుక్య కాలేజీ ప్రిన్సిపల్ సూరిబాబు గారిని ఎప్పటికీ మర్చిపోలేను. చాలా మంచివారు ఆయన.నేను గణపవరం లో ఉన్న శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు గారి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్స్ లో చేరాను. ప్రస్తుతం నేను డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాను.

నా జీవితంలో మరిచిపోని సంఘటనలు కొన్ని ఉన్నాయి అందులో ఒకటి నేను ఆరో తరగతి చదువుతున్నప్పుడు. మార్చి 4వ తేదీన నాకు 24 గంటలు నొప్పి ఆపరేషన్ జరిగింది. రెండు రోజులు నొప్పితో ఉన్న నన్ను స్కానింగ్ తీయించడానికి అని భీమవరం తీసుకువెళ్లారు. అక్కడివారు స్కానింగ్ తీసి 24 గంటలు నొప్పి ఇది వెంటనే ఆపరేషన్ చేయకపోతే మీ అమ్మాయి చనిపోతుందని. మా నాన్నకు చెప్పి చెప్పారు. వెంటనే నన్ను హాస్పిటల్ చేర్చి ఆపరేషన్ చేయించారు .నేను కళ్ళు తెరిచి చూసేసరికి మా నాన్నగారుఏడుస్తున్నారు.

మా నాన్నగారు ఎడవడంచూడడం అదే మొదటిసారి ఈ సంఘటన నాకు జీవితాంతం గుర్తుంటుంది.ఇంకొక విషయం చెప్పడం మర్చిపోయానండోయి.***మా ఇంట్లోయువరాణి నేనే ,మా తల్లిదండ్రుల గారాలపట్టి, ముద్దుల కూతుర్ని.*** **ఇదండీ నా చిన్న జీవితం యొక్క చిన్న కథ ఇప్పటివరకు చదివినందుకు మీకు నా యొక్క ధన్యవాదాలు. జీవితంలో ఒకటి గుర్తుపెట్టుకోండి ఏం చేసినా మనస్పూర్తిగా చేయండి .ఎప్పుడు మీ తల్లిదండ్రులకు చెడ్డపేరు తీసుకురాకండి.మీ – బేబీ చాందిని .**

## మహాకవి కాళిదాసు పాండిత్యం





ఒకసారి పరిచారికలు స్నానఘట్టం దగ్గర భోజరాజుకు తలస్నానం చేయిస్తున్నారట. ఒక పరిచారిక చేతినుండి పొరపాటున చెంబు జారి స్నాన ఘట్టం మెట్ల మీదినుంచి శబ్దం చేసుకుంటూ పోయిందిట. భోజరాజుకు ఆశబ్దం ఇలా వినిపించిందట. "టంటంట టంటంట టంటంట టం"ఆ పాదం సంస్కృతం లోని అనుష్టుప్ ఛందస్సు. ఆయనకు ఒక చిలిపి ఆలోచన వచ్చింది. ఆ రోజు సభలో ఆ పాదం యిచ్చి దీన్ని యెవరైనా పూర్తి చేయ గలరా?అని అడిగాడట. పండితులందరూ ఆ అర్థం లేని పాదం తో ఎలా శ్లోకం పూర్తీ చెయ్యాలో తెలీక తలలు పట్టుకున్నారు. కాళిదాసు లేచి నేను పూర్తీ చేస్తాను. అని యిలా పూర్తి చేశాడు.

**శ్లోకం-- రాజాభిషేకే మదవిహ్వలాయా హస్తాత్ చ్యుతః హేమఘటః యువత్యా: సోపాన మార్గేషు కరోతి శబ్దం టంటంట టంటంట టంటంట టంటం అర్థము:** రాజుగారికి పరిచారికలు స్నానం చేయిస్తున్నారు. ఆ సమయంలో ఒక పరిచారిక రాజుగారి సౌందర్యాన్ని చూసి మై మరచి చేతిలోని కలశాన్ని జారవిడిచింది. ఆ కలశం 'టంటంట టంటంట టంటంట టంటం' అని శబ్దం చేస్తూ మెట్ల మీదినుంచి దొర్లింది.

రాజు ఆశ్చర్య పోయి కవి గారూ మీరా సమయములో అక్కడ లేరు కదా మరి సరిగ్గా ఎలా చెప్ప గలిగారు?అన్నాడు. సభలో ప్రవేశించే సమయములో మీ చిరునవ్వునీ, ఉత్సాహాన్ని చూసి ఊహించి పూర్తి చేశాను. అన్నాడు కాళిదాసు. అందుకే ఆయనను మహా కవి కాళిదాసు అంటారు.

# అయ్యె బాబోయ్...........నా గురించి చెప్పాలా?



వై.కృష్ణకుమారి II B.Sc (MPC),
S.CH.VPMR ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం,
ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -534198
మొబైల్: +91 99857 43188

నా పేరు వై.కృష్ణకుమారి. నేను 25 నవంబర్ 2003లోజన్మించాను. మా అమ్మ పేరు వెంకటలక్ష్మి. మా అమ్మఅంటే నాకు చాలా ఇష్టం. మా నాన్న పేరు ప్రకాశ రావు. మాది చానమిల్లి అనే గ్రామము. మా అమ్మమ్మ వాళ్ళ ఊరు కలిగొట్ల. నాకు మా అమ్మమ్మ, తాతయ్య అంటే చాలా ఇష్టం. వాళ్లు నన్ను చాలా బాగా చూసుకుంటారు. చిన్నప్పటినుంచి వాళ్ళ ఇంటి దగ్గరే ఉన్నాను. వాళ్ళ ఊర్లోనే పెరిగాను. నాకు అందరికన్నా మా అమ్మమ్మ, తాతయ్య, మావయ్య అంటేనే ఇష్టం. నాకు అక్కడ వాళ్లతో ఉండడం అంటేనే ఇష్టం. వాళ్ల ఊరు, అక్కడి ప్రకృతి చాలా బాగుంటుంది. అందరూ చాలా బాగా మాట్లాడుతారు.

నేను పుట్టినప్పుడు నా గురించి అందరూ చాలా కంగారు పడ్డారంట. ఎందుకంటే మా అమ్మ పొట్టిగా ఉంటుంది. నేను ఎలా పుడతానో, ఎలా ఉంటానో అని చాలా కంగారు పడ్డారు. అదృష్టవశాత్తు నేను బాగానే ఆరోగ్యంగా పుట్టాను. కానీ నాకు ఆరు నెలలు ఉన్నప్పుడు మెదడువాపు అనే వ్యాధి వచ్చింది. అప్పుడు నన్ను చాలా ఆసుపత్రులకు తిప్పారంట. చాలా డబ్బులు ఖర్చు పెట్టారంట. ఎవరు ఎన్ని మాటలు అన్నా మా తాతయ్య వాళ్ళు చాలా జాగ్రత్తగా చూసుకున్నారు. అప్పుడు మా తాతయ్య నాకు రక్తం ఇచ్చి కాపాడారంట. నా గురించి ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారంట. దీన్నిబట్టి అర్థమవుతుంది వాళ్లకి నేనంటే ఎంత ఇష్టమో. వాళ్లు నన్ను చాలా గారాబంగా చూసుకుంటారు. మా తాతయ్య వాళ్ళే మాకు ఎప్పుడూ అండగా ఉండేవారు.

నేను కొంచెం ఎదిగాక మా ఊరు అంటే చానమిల్లి వచ్చాను. నేను మా అమ్మమ్మ వాళ్ళ ఇంటి దగ్గర ఉన్నప్పుడు వాళ్లతో అనేదాన్ని ఇల్లు అయితే ఉంది కానీ, మమ్మల్ని అసలు చూసుకోరు అని. మా అమ్మమ్మ వాళ్ళ ఇంటిదగ్గర ఎంత సంతోషంగా ఉన్నానో, అంత బాధపడాల్సి వస్తోంది మా నానమ్మ వాళ్లఇంట్లో. మా అమ్మ చాలా బాధలు, కష్టాలు అనుభవించింది మా నానమ్మ అసలు మా అమ్మని చూసేది కాదు.

మా నాన్నకు మందు త్రాగే అలవాటు ఉంది. త్రాగకపోతే బాగానే ఉంటాడు. కానీ తాగితే మంచిగా ఉండడు. మా అమ్మని తిడతాడు. కానీ మా నాన్నకు నేనంటే చాలా ఇష్టం. మా నాన్నకు తమ్ముడు ఉన్నాడు. మా నానమ్మ మా బాబాయ్ ని బాగా చూసుకుంటుంది. బాగా చదివించింది. కానీ మా నాన్నని అసలు చదివించకుండా వెనకాల తిప్పుకుంది. మా నానమ్మ మా నాన్నని చిన్నప్పటినుంచి సరిగ్గా పెంచితే, మేము ఇప్పుడు ఇలా ఉండే వాళ్ళము కాదు. మా తాతయ్య మా అమ్మని, నన్ను బాగా చూసుకునేవారు.

మా బాబాయ్ కి పెళ్లయ్యాక, మేము ఆ ఇంట్లో నుంచి బయటకు వచ్చేశాము. మా ఊరిలోనే బయట అద్దెకు ఉండేవాళ్ళము. మా అమ్మమ్మ తరుపు తాతయ్య ప్రతివారం వచ్చి నన్ను చూసుకునేవారు. నేను అంటే వాళ్లకి చాలా ఇష్టం. మా అమ్మమ్మ పేరు మంగతాయారు.మా తాతయ్య శ్రీనివాసరావు. వీరంటే నాకు ఎంత ఇష్టమో నేను మాటల్లో చెప్పలేను.

మా నానమ్మ తరుపు తాతయ్య నన్ను బడిలో చేర్పించారు. నేను అంగన్వాడి మా అమ్మమ్మ వాళ్ళ ఇంటి దగ్గరే చదివాను. అక్కడ నేను చాలా సంతోషంగా ఉండేదాన్ని. మా అమ్మ వాళ్ళ చెల్లి (చిన్నమ్మ) నాకు అక్షరాలు నేర్పించిందంట. అంగన్వాడీలో అందరికన్నా ముందు నేనే చెప్పేసేదాన్ని అంట. కానీ తర్వాత బడిలో వేస్తే నేను అసలు

బడికి వెళ్లే దాన్ని కాదంట. మా అమ్మమ్మ వాళ్ళ ఇంటికి కొంచెం దూరంలో మా ఇంకో నానమ్మ వాళ్ళ ఇల్లు ఉంటుంది. దానికి కొంచెం దూరంలో బడి ఉంటుంది. మా ఇంటి దగ్గర నుంచి బడికి వెళ్తున్నాను అని బయలుదేరి, మా నానమ్మ వాళ్ళ ఇంటి దగ్గర ఉండిపోయేదాన్ని. అక్కడ ఉండి పోతున్నాను అని మా తాతయ్య వాళ్ళ అమ్మ వచ్చి మా అమ్మమ్మ వాళ్లకు చెప్పేసేది. ఈ విషయం మా అమ్మమ్మ వాళ్లకి తెలిసినా, ఏమీ అనేవారుకాదు. ఎందుకంటే వాళ్లకి నేనంటే గారం.

నేను చానమిల్లి వచ్చాక, ఇక్కడ స్కూల్లో చేర్పించారు. ఇక్కడ స్కూల్లో చాలా బాగా చదువు చెప్పేవారు. స్కూల్లో అందరూ చాలా బాగా మాట్లాడేవారు. అందరూ స్నేహితులు అయ్యారు. మేము ఐదుగురు స్నేహితులు ఉండేవాళ్ళము. మేము ఎప్పుడూ కలిసే బడికి వెళ్లే వాళ్ళము. వారి పేర్లు జ్ఞాన జ్యోతి, కావ్య, భారతి, అంజలి, నేను. మేము ఎప్పుడూ కలిసే ఉండే వాళ్ళము. అందరూ బాగా చదువుతారు. స్కూల్ కి అందరూ కలిసి వెళ్లే వాళ్ళము.

మొదట్లో మొదటి స్థానాల్లో నేను, జ్ఞాన జ్యోతి ఇద్దరమే ఉండేవాళ్ళం. మా ఇద్దరిలోనే మొదటి, రెండవ ర్యాంకులు వచ్చేవి. మూడవ తరగతిలో కావ్య వచ్చింది. మాలో పోటీ తత్వం పెరిగింది. చాలా పోటీతో చదివే వాళ్ళము. వాళ్ల కన్నా నాకే మొదటిర్యాంకు రావాలని అనుకునేదాన్ని. వాళ్లకి తెలియకుండా నేను చదివేసుకునేదాన్ని. ఆటలకు కూడా వెళ్లకుండా తరగతులలోనే ఉండి చదువుకునే వాళ్ళము. **మొదటి, రెండవ మరియు మూడవ ర్యాంకులు కచ్చితంగా మా ముగ్గురిలోనే వచ్చేవి.** చాలా స్నేహంగా ఉండే వాళ్ళము. అసలు గొడవలు పడే వాళ్ళం కాదు. చాలా ఐకమత్యంగా ఉండే వాళ్ళం.

స్కూల్లో వెంకటరత్నం సార్ ఉండేవారు. ఆయన చాలా బాగా పాటాలు చెప్పేవారు. అందరితో చాలా బాగా ఉండేవారు. మంచి మాటలు చెప్పేవారు. అందరితో సరదాగా ఉండాల్సిన సమయంలో సరదాగా, చదువు విషయంలో కఠినంగా ఉండేవారు.అందరి సమస్యలు తెలుసుకుని, వారికి అనుగుణంగా ఉండేవారు. చదువు రాని వాళ్లకు కూడా చాలా బాగా చెప్పేవారు. మా చేత ఐదవ తరగతిలో వివేకానంద పరీక్ష రాయించారు. మేము ఐదుగురు ఆ పరీక్షలో పాల్గొన్నాము. కానీ మాకు ఆ పరీక్షలో మార్కులు తక్కువ వచ్చాయి. మొదటి, రెండవ బహుమతులు ఇచ్చారు.

నేను చిన్నప్పుడు చాలా బాగా చదివేదాన్ని. 20 మార్కులకు పరీక్ష అయితే 19 మార్కులు వచ్చినా ఏడ్చేసేదాన్ని. ఎంతకు పరీక్ష పెట్టినా, ఆ మొత్తం మార్కులు రావాలని కోరుకునే దాన్ని. వెంకటరత్నం సార్ చాలా ప్రేరణగా మాట్లాడేవారు. అలాగే ఉండేవారు కూడా. లలితా మేడంగారు కూడా ఉండేవారు. ఈవిడ ఎప్పుడూ కఠినంగానే ఉండేవారు. కానీ చాలా బాగా చదువు చెప్పేవారు. చదవకపోతే అసలు ఊరుకునే వారు కాదు. శివ జ్యోతి మేడం గారు కూడా ఉండేవారు. ఈవిడ కూడా చాలా బాగా చెబుతారు. మేడంకి ఇద్దరు అమ్మాయిలు. ఇద్దరూ చిన్న పిల్లలే. పెద్ద అమ్మాయి పేరు వైశాలి. రెండవ అమ్మాయి పేరు సరిగ్గా గుర్తులేదు. మేడమ్ వాళ్ళ ఇల్లు కూడా స్కూల్ పక్కనే ఉండేది. పిల్లల్ని స్కూల్ కి తీసుకు వస్తే వాళ్లతో ఆడుకునే వాళ్ళం.

తర్వాత నవోదయ పరీక్ష రాశాం. కానీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేకపోయాను. చాలా సాధన చేశాను. కానీ ర్యాంకు రాలేదు. అలా సరదాగా, సంతోషంగా నేను ఐదో తరగతి పూర్తి చేసుకున్నాను. తర్వాత హై స్కూల్ కి వెళ్ళాలి. ఇది కూడా మా ఊర్లోనే ఉంది. అక్కడ కూడా చదువు బాగా చెప్తారు. ఉపాధ్యాయులు అందరూ బాగా చెప్పేవారే ఉన్నారు. నేను అక్కడ పాఠశాలలో చేరాను. వేరే స్కూల్ల నుండి చాలామంది ఇక్కడ చేరారు. చాలా మంది స్నేహితులు అయ్యారు. మా ఐదుగురు స్నేహితులు కూ

డా అక్కడే చేరాము. అక్కడ పావని, యమునా మా ఐదుగురితో బాగా ఉండేవారు. ఈ పాఠశాలకు కూడా మేమందరం కలిసి వెళ్లే వాళ్ళం.

ఈ పాఠశాలలో కూడా మా ముగ్గురిలోనే ర్యాంకులు వచ్చేవి. చాలా పోటీ తత్వంతో చదివే వాళ్ళం. నాకు చదువు అంటే చాలా ఇష్టం. వాళ్లకి ర్యాంకు వచ్చేస్తాదేమోనని, భయంతో ఇంకా ఎక్కువ చదివేదాన్ని. ఒక మార్కు తక్కువ వచ్చినా చాలా బాధపడేదాన్ని. ఏడ్చేసే దాన్ని. ఆ పాఠశాలలో మాకు చదువు చెప్పే ఉపాధ్యాయులు అందరూ చాలా బాగా చెప్పేవారు. అందరూ చాలా ఆదర్శంగా ఉండేవారు. J.V గారు ఉండేవారు. ఆయన అసలు పేరు జొన్నల వీరభద్రం. కానీ అందరూ ఆయన్ని J.V గారు అనే అంటారు. ఆయన సోషల్ చెప్తారు. చాలా బాగా చెప్తారు. అసలు చదువు రాని వారికి కూడా ఆయన చెప్తే అర్థం అయిపోతుంది. అంత బాగా చెబుతారు. ఆయన పాఠం చెప్పారంటే మళ్ళీ మనం మర్చిపోలేము. చదువు విషయంలో కఠినంగా ఉంటారు. అలాగే మిగిలిన విషయాల్లో చాలా సరదాగా ఉంటారు. నవ్విస్తారు. ఆయన నన్ను కృష్ణ అని పిలిచేవారు. నాకు ఆయన నన్ను అలా పిలవడం అంటేనే ఇష్టం.ఆయన ఎప్పుడూ అలాగే పిలిచేవారు.

అయ్యో మర్చిపోయా, నాకు ఇంకొక పేరు కూడా ఉంది. **అదే మీనా కుమారి.** దీనిని మా నానమ్మ వాళ్ళు చర్చిలో పెట్టారంట. కానీ తర్వాత మా తాతయ్య స్కూల్లో చేర్పించినప్పుడు కృష్ణకుమారి అని పెట్టారు. ఇంక అంతే అప్పటినుంచి నా పేరు కృష్ణకుమారి అయిపోయింది. కానీ నాకు మీనా అని పిలవడం అంటేనే ఇష్టం. నన్ను అందరూ అలాగే పిలిచేవారు. నా స్నేహితులు అందరూ కూడా అలాగే పిలిచేవారు. చిన్నప్పుడు నేను మా అమ్మమ్మ వాళ్ళ ఇంటి దగ్గర చర్చ్ కి కూడా వెళ్లదాన్ని. అయ్యయ్యో అసలు అంశం మారిపోయింది. J.V గారు నన్ను అలా పిలిస్తేనే నాకు ఇష్టం. కానీ నేను ఎనిమిదవ తరగతికి వచ్చాక, J.V గారు వెళ్లిపోయారు. అప్పుడు ఇంకొకరు వచ్చారు. ఆయన పేరు రామారావు గారు. ఈయన కొంచెం ముసలివారు. వయసు అయిపోయింది. ఈయన చెప్తారు. కానీ ఏమీ అర్థం అయ్యేది కాదు. మా పాఠశాలలోనే మాకు 10 వ తరగతి అయిపోయాక 10 నుండి తప్పుకున్నారు. ఎందుకంటే వయసు అయిపోయింది.

ఇంకా తెలుగు సార్, హిందీ మేడం గారు,ఉండేవారు. వాళ్లు రోజూ అసైన్మెంట్ పెట్టేవారు. హిందీ మేడం గారు వెళ్లిపోయాక ఇంకొక మేడం వచ్చారు. ఏసు బాబు గారు ఉండేవారు. ఈయన భౌతిక శాస్త్రం చెప్తారు. చాలా బాగా చెప్పారు. అందరితో సరదాగా ఉంటారు. బాగా అర్థమయ్యేది. ఇంగ్లీష్ కూడా చాలా బాగా చెప్పేవారు. బాగా అర్థమయ్యేది. ఏడవ తరగతి వరకు రమేష్ సార్ చెప్పేవారు. తర్వాత రాజకుమారి మేడం చెప్పేవారు. ఈవిడ రాజులు. బాగా చెప్తారు. Tenses అవి మాకు చిన్నప్పటినుంచే చెప్పేవారు. Tenses, degrees ఎప్పుడూ చెప్తూ ఉండేవారు. కానీ అందరూ మేడమ్ ని తిట్టుకునేవారు. ఎప్పుడూ అవే చెప్తుంది అని. కానీ మాకు ఇప్పుడు తెలుస్తుంది ఆవిడ అప్పుడు ఎందుకు అలా చెప్పేవారో అని.

కార్తీకమాసం ఆ సమయంలో మేడం మామిడి ముక్కలు ఉప్పు కారం వేసి ఇచ్చేవారు. ఏదైనా సందర్భాలలో ఎగ్ పఫ్, కర్రీ పఫ్ కూడా ఇచ్చేవారు. ఐస్ క్రీమ్ కూడా ఇప్పించేవారు. మాకు చదువుతోపాటు ముగ్గులు కూడా నేర్పించేవారు. ఆడపిల్లల పట్ల చాలా శ్రద్ధగా ఉంటారు. చాలా మంచివారు. సామాన్య శాస్త్రం 8వ తరగతి వరకు ఒక సార్ చెప్పారు. తర్వాత ఇంకొకసార్ వచ్చారు. ఇద్దరూ చాలా బాగా చెప్పేవారు. రెండవ సారి చెప్పిన సార్ పేరు రాంబాబు గారు. అందరితో చాలా బాగా ఉంటారు. బాగా మాట్లాడుతారు. చదువు విషయంలో చాలా కఠినంగా

ఉంటారు. చాలా బాగా చదివిస్తారు. పదవ తరగతిలో ఆయనే మా పట్ల చాలా శ్రద్ధ చూపించారు. అన్ని సబ్జెక్టులు కూడా చదివించేవారు.

ఇంగ్లీష్ మేడంగారు చాలా ప్రాజెక్టులు చేయించారు.గణితం మాకు అప్పారావు గారు చెప్పేవారు.ఈ సార్ కూడా బాగా చెప్పేవారు.అందరూ నన్ను బాగా చూసుకునేవారు. ఎనిమిదో తరగతి చదువుతున్నప్పుడు నాకు కామెర్లు, టైఫాయిడ్ వచ్చాయి. నన్ను మా అమ్మ అమ్మమ్మ వాళ్ళ ఇంటికి తీసుకు వెళ్ళింది. అక్కడ నుంచి నన్ను మా తాతయ్య తీసుకువెళ్తారు. ఆ రోజు శనివారం అప్పుడు నేను స్కూల్ కి వెళ్ళి వచ్చేసాను. మా N.S సార్ అసైన్మెంట్ ఉంది అన్నారు. ఎవరు రాయకపోయినా బయటికి పంపించేస్తానని చెప్పారు. అందరూ కచ్చితంగా రాయాలి.

నాకు జ్వరం కాబట్టి నేను చదవలేదు. శనివారం సాయంత్రం నన్ను మా అమ్మ కలిగొట్ల తీసుకువెళ్లింది. నేను మనసులో అనుకుంటున్నాను, అమ్మో నేను చదవలేదు. నన్ను సార్ బయటకు పంపించేస్తారేమో, మా అమ్మ నన్ను ఊరికి తీసుకువచ్చిందని. ఆ రోజు నన్ను మా తాతయ్య ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ నాకు కామెర్లు, టైఫాయిడ్ అని చెప్పారు. ఒక రెండు రోజులు ఇక్కడే ఉండాలి, సోమవారం పంపించేస్తామని డాక్టర్ చెప్పారు. నాకేమో భయం వేస్తుంది. సోమవారం పంపించేస్తే నేను స్కూల్ కి వెళ్ళాలి కదా. నాకు అసైన్మెంట్ రాలేదు. అమ్మో సార్ నన్ను తిడతారేమోనని అనుకుంటున్నాను. సోమవారం కాదు నన్ను ఇంకో రెండు రోజులు ఉంచితే బాగుండును. అప్పుడు సార్ నన్ను ఏమీ అనరు అనుకుంటున్న. అప్పుడు నాకు తెలియదు కదా. చాలా కంగారు పడ్డాను. నేను ఎప్పుడు అలా అనుకున్నానోగానీ,15రోజులు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చింది.

ఒకరోజు ఏమయ్యింది అంటే, నాకు అప్పట్లో రొయ్యలు అంటే చాలా ఇష్టం. మా చిన్నమ్మ మా అమ్మకు రొయ్యల కూర తెచ్చింది. నేను అసలు ఏమీ తినకూడదు. పెరుగు కూడా కాదు. మజ్జిగ వేసుకుని తినాలి. ఉప్పు కూడా వేసుకోకూడదు. ఇడ్లీ పంచదార వేసుకుని తినాలి. ఇవి రెండూ తప్పితే అసలు ఇంకేమీ తినకూడదు. నాకు రొయ్య తినాలి అనిపించి,మా అమ్మ బయటకు వెళ్ళినప్పుడు, అమ్మకు తెలియకుండా తినేసాను.

సాయంత్రం నాకు ఒణుకు మొదలయ్యింది. అమ్మో కాళ్ళు, చేతులు వణికి పోతున్నాయి. చాలా నొప్పిని భరించాను. కింద నర్సును పిలవాలి. నన్ను ఒకద్దాన్నే వదిలి వెళ్ళలేక, మా అమ్మ పక్కన ఉన్న ఆవిడను నన్ను చూసుకోమంది. ఆవిడ లావుగా ఉంది. వచ్చి నా మీద పడుకుని పోయింది. నేను ఆనుకోకుండా ఉండాలని ఆవిడ అలా చేసింది. కానీ నాకు ఇంకా నొప్పి వచ్చింది.కాళ్ళు,చేతులు కదలకుండా ఉండాలంటే ఆ సమయంలో చాలా కష్టం.నోటంటా మాట రావట్లేదు ఆవిడకి చెబుదామంటే. ఆ సమయంలో అనిపించింది. అనవసరంగా తిన్నాను అని. ఊపిరి ఆడట్లేదు. మాట రావట్లేదు. అమ్మో చాలా బాధగా అనిపించింది. అప్పుడు నర్స్ వచ్చి ఇంజక్షన్ చేసి, ఏదో చేసింది.మా అమ్మ కు చెప్పలేదు రొయ్య తిన్నానని. తర్వాత మెల్లగా తగ్గింది.

డ్రిల్ సార్ ఉండేవారు. మొదట్లో సురేష్ సార్ ఉండేవారు. ఆయన చాలా సీరియస్ గా ఉంటారు. కానీ చాలా మంచివారు. అందరూ ఆయన మాటే వింటారు. బాగా మాట్లాడుతారు. ఆయన వెళ్లిపోయాక ఇంకొకసార్ వచ్చారు. ఆయన పేరు కామేశ్వరరావు గారు. చాలా ఆటలు ఆడించేవారు. ఒకసారి ఆయన స్నేహితురాలు వచ్చారు. ఆవిడ పేరు పద్మావతి మేడం. ఆవిడ వచ్చి ఆట ఆడిస్తున్నప్పుడు నేను సరదాగా వెళ్ళాను.సాఫ్ట్ బాల్ మరియు బేస్ బాల్ ఆడిస్తున్నారు. మేడం అందరిలో కొందరిని ఎన్నిక చేసుకొని ఆటలపోటీకి తీసుకు వెళ్తాను అన్నారు. నేను అనుకోకుండా మొదటిసారి వెళ్లాను. నన్ను ఎంపిక చేసుకున్నారు. ఐదుగురిని ఎన్నుకొని మమ్మల్ని పోటీకి

తీసుకువెళ్లారు.**వారిలో కూడా నేను జిల్లా స్థాయికి ఎంపిక అయ్యాను**. నన్ను ఒకద్దాన్నే మా స్కూల్ నుంచి ఆరుగొలను తీసుకువెళ్లారు. మేడంది వేరే ఊరు. వాళ్ల విద్యార్థులను కూడా తీసుకువచ్చారు.

నేను మొదటిసారి ఒక్కదాన్నే వెళ్ళాను. అది బాయ్స్ స్కూల్. అందరూ వాళ్లే ఉన్నారు. వాళ్లకి సెలవులు ఇచ్చారని వాళ్లు వాళ్ళ ఇంటికి వెళ్తున్నారు. మొదట నేనే అక్కడికివెళ్లాను. నేను ఒకదాన్నే అమ్మాయిని ఉన్నాను అక్కడ. నాకు చాలా భయం వేసింది.తర్వాతఅందరూ వచ్చారు. అక్కడ ఐదు రోజులు ఉన్నాము. అందరూ బాగా మాట్లాడేవారు. బాగా ఆనందించాము.అది Boys Welfare School. అక్కడ పొద్దున్న లేవగానే పాటలు పెడతారు. అక్కడ ప్రకృతి చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆటలు నేర్పించే వారు కూడా వచ్చారు. ఆటలు ఆడాము.తర్వాత మళ్లీ వచ్చేశాం.నాకు సర్టిఫికెట్ వచ్చింది.ఆ తర్వాత నేను పదవ తరగతి చదువుతున్నప్పుడు మళ్ళీ నన్ను ఆటలకు తీసుకువెళ్లారు.

ఈసారి అనంతపురం వెళ్లాలి. మా అమ్మ వెళ్ళమంటుందో లేదో అనుకున్నాను. అసలే పదవ తరగతి. పరీక్షలకు చదువుకోవాలని ఆలోచించాను.సార్ మా అమ్మని ఒప్పించారు. మా అమ్మ వెళ్లడానికి ఒప్పుకుంది.మళ్ళీనేను ఒకద్దాన్నే వెళ్ళాలి. అంత దూరం ఎలా వెళ్తానో,ఉండగలనో లేదో అనుకున్నాను. సార్ నన్ను ఏలూరు రైల్వే స్టేషన్ దగ్గరకు తీసుకువెళ్లారు. అక్కడ పద్మావతి మేడం, వారి విద్యార్థులు ఉన్నారు. ఇంకా మన జిల్లా నుంచి వచ్చే ఇతర విద్యార్థులు, సార్లు ఉన్నారు. మా సార్ అక్కడికి రాలేదు. నన్ను కూడా పద్మవతి మేడం గారు తీసుకెళ్లారు.ఆవిడ చాలా మంచివారు. వారి విద్యార్థులలాగానే నన్ను కూడా చాలా బాగా చూసుకున్నారు. రైలు మీద అనంతపురం వెళ్ళాము. రెండు రోజులు ప్రయాణం. అసలు రాత్రులు నాకు నిద్ర పట్టలేదు. మెలుకువగానే ఉన్నాను.అనంతపురం జిల్లాలోని సోమందేపల్లి అనే ఊరు వెళ్లాలి. రైలులోనే మేము ఏదైనా కొనుక్కుని తిన్నాం. నేను బిర్యాని కొనుక్కున్నాను. అది సగం తినేసరికి నాకు కడుపు నిండిపోయింది.మిగిలినది పడేద్దామంటే మేడం,ఇంకొకసార్ తిట్టారు,తినాలి కదాని.ఎలాగైతేనే పడేశాను.

అక్కడ ఐదు రోజులు ఉన్నాం. అక్కడ నేను చాలా బాగా ఎంజాయ్ చేశాను. అక్కడివి నాకు చాలా తీపి జ్ఞాపకాలు ఉన్నాయి. చాలామంది కొత్త స్నేహితులు పరిచయమయ్యారు. వెళ్ళిన రోజు మేము అక్కడ ఉండడానికి రూమ్స్ ఇచ్చారు. చాలామంది పెద్దల్ని పిలిచి ప్రార్థన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మాఆటలు ప్రారంభించాం. అక్కడ నిఖిల అనే ఒక అమ్మాయి పరిచయం అయ్యింది. తను చాలా బాగా చదువుతుంది అంట. అక్కడ రోజు మాకు భోజనాలు అన్నీ చాలా బాగా పెట్టేవారు. వాళ్ల ఊరిలో ఏదో ఒక పదార్థం ప్రాముఖ్యంగా ఉంటుంది అంట. అది మా కోసం వండి పెట్టారు. మమ్మల్ని చాలా బాగా చూసుకున్నారు.

సాయంత్రం మా కోసం క్యాంపు ఏర్పాటు చేశారు. చాలా అందంగా దాన్ని ఏర్పాటు చేశారు. వేదిక ఏర్పాటు చేసి, లైటింగ్స్ పెట్టారు. భోగిమంట అటువంటి రకంగా మంటను ఏర్పాటు చేశారు. ఆ మంట చుట్టూ డాన్స్ లు వేశారు. అందరూ దానిలో సంతోషంగా పాల్గొన్నారు. పాటలు పాడారు. మంచి మంచి విషయాలు చెప్పారు. అక్కడికి వెళ్లడం నాకు చాలా ఆనందాన్ని కలగజేసింది. మాతో యువరాజ్ సార్ కూడా వచ్చారు. ఆయన కూడా అక్కడ డాన్స్ వేశారు. మేమందరం అక్కడ ఎంత ఆనందపడ్డామో మాటల్లో చెప్పలేము. అటువంటి జ్ఞాపకాలను నేను అసలు మర్చిపోలేను. అక్కడే ఉండి పోదామనిపించింది.

అక్కడ నాకు ఇంకొక సర్టిఫికెట్ వచ్చింది. ఒకటి సాఫ్ట్బాల్ కి, మరొకటి బేస్ బాల్ కి. మనకి వచ్చిన ఎటువంటి అవకాశాల్ని మనం వదులుకోకూడదు అని నాకు అప్పుడు అర్థమయింది. అక్కడనుండి వచ్చేసాను. అప్పుడు 10వ తరగతి కాబట్టి బాగా చదవాలి. మేమందరం ట్యూషన్ కి వెళ్ళాలి. వెళ్లే వాళ్ళము. స్కూల్ నుంచి వచ్చేసాక ట్యూషన్ కి వెళ్లేవాళ్లం. సార్ మమ్మల్ని 9 కి వదిలేవారు.

అప్పుడే నాకు శివ,మనోజ్ కొంతమంది పరిచయమయ్యారు. వీళ్లు మా తరగతే. కానీ నేను ఎప్పుడూ మా తరగతి అబ్బాయిలతో కానీ, ఇంకా ఎవరితోనూ మాట్లాడలేదు. వీళ్ళు చాలా మంచివారు. నన్ను చెల్లి అంటారు. నాకు అన్నయ్య అంటే చాలా ఇష్టం. ఎందుకంటే నాకు ఎవరూ అన్నయ్యలు లేరు. నన్ను ఎవరైనా మనస్ఫూర్తిగా చెల్లి అని పిలిస్తే నేను చాలా ఆనందపడతాను. వీళ్ళను నేను అన్నయ్య అని పిలవను కానీ వారిపట్ల అటువంటి అభిప్రాయమే ఉంటుంది. మనోజ్ నన్ను చెల్లి అని పిలుస్తాడు. శివ అయితే నాతో అసలు ఎప్పుడూ మాట్లాడలేదు. మామూలుగా ఎప్పుడైనా మాట్లాడుతాడు. ఎప్పుడూ చాటింగ్ లోనే మాట్లాడుకుంటాము. శివ నాకు అన్నయ్య లాంటివాడు. నాతో చాలా బాగా మాట్లాడుతాడు. చాలా మంచివాడు. అన్నయ్య మాత్రమే కాదు, బెస్ట్ ఫ్రెండ్ కూడా. నేనువీళ్ళతో మాట్లాడతానని మా అమ్మకి కూడా తెలుసు.ఏదున్నా మా అమ్మకి చెప్తాను.శివ నన్ను సొంత చెల్లి లాగే చూసుకుంటాడు, నేను కూడా తననిసొంత అన్నయ్యలాగే అనుకుంటాను. ఇలా ఆడుతూ పాడుతూనే పదవ తరగతి పూర్తి చేసాము. పరీక్షలు బాగా రాసాము.నేనుచాలా ఆశించాను,నాకు 10/10 రావాలని. చాలా బాగా చదివాను కూడా. కానీ నాకు రాలేదు. నేను చాలా బాధపడ్డాను. నేను అనుకున్నది ఏమీ అసలు జరగట్లేదు. నా చిన్నప్పటి నుంచి నేను అనుకునేదాన్ని.నాకు 10/10 రావాలి అని. ఎలాగైనా రావాలి అనుకున్నాను. కానీ రాలేదు. నాకు 9.7 వచ్చాయి. జ్ఞాన జ్యోతి కి 10/10 వచ్చాయి. నాకు రెండవ ర్యాంకు వచ్చింది.

మేము మొదట్లో ఆ పాఠశాలకు వెళ్ళినప్పుడు అనుకునే వాళ్ళము. అప్పుడు ఫస్ట్ వచ్చిన వారికి మంచి మంచి బహుమతులు చాలా ఇచ్చేవారు. నాకు కూడా వస్తే అలా ఇస్తారు అనుకునేదాన్ని. కానీ అప్పుడు ఉన్న ఉపాధ్యాయులు అందరూ మారిపోయారు. ఇప్పుడు మేము పదవ తరగతి పూర్తి చేసుకునే సరికి ఏమీ లేవు. ఇప్పుడు కూడా ఇచ్చారు కానీ కొన్నే. IIIT కి పెట్టుకున్నాను. కానీ రాలేదు. పదవతరగతి అయ్యాక సెలవులలో పాలిటెక్నిక్ పరీక్ష రాశాను. ర్యాంకు వచ్చింది. కానీ వెళ్ళలేదు. మా అమ్మకు కొడుకు అంటే చాలా ఇష్టం. నాకు ఎవరు లేరు. నేను ఒకద్దాన్నే.

మా ఇంటి ముందు సాయి అని ఒకడు ఉండేవాడు. నా కన్నా ఒక సంవత్సరం చిన్నవాడు. తమ్ముడు అవుతాడు. మా అమ్మ వాడిని నా కొడుకు అంటుంది. వాడిని బాగా చూసుకుంటుంది. నాకు అది అసలు నచ్చేది కాదు.నాకు, వాడికి అసలు పడేది కాదు.ఎప్పుడూ తిట్టుకుంటాము. కొట్టుకుంటాము. నేను ఏడిస్తే వాడు నవ్వేవాడు. వాడు ఏడ్చినప్పుడు నేను నవ్వితే నన్ను కొట్టేసేవాడు. చిన్నప్పుడు అంతే, మనకన్నా పక్కన వాళ్ళని మన అమ్మ చూస్తే కోపం వచ్చేస్తుంది. అప్పుడు జరిగినవన్నీ ఇప్పుడు తలుచుకుంటే నవ్వు వస్తుంది. ఎంత కొట్టుకున్నా వాడితోనే ఆడుకునేదాన్ని.

తరువాత నేను గణపవరం చాణిక్య జూనియర్ కళాశాలలో చేరాను. M.P.C తీసుకున్నాను. ఈ కళాశాలలో సార్లు, మేడమ్ లు కూడా చాలా బాగా చెప్తారు. కానీ ఎందుకో తెలియదు. నా చదువు హఠాత్తుగా తగ్గిపోయింది. అంతకుముందు చాలా బాగా చదివే దాన్ని. కానీ ఇప్పుడు ఎందుకు చదవట్లేదో అసలు అర్థం అవ్వట్లేదు. ఇప్పుడు

చదవట్లేదు అని నాకు తెలుస్తుంది. కానీ నేను చదవలేక పోతున్నా. ఈ కళాశాలలో కూడా అందరూ బాగా చెప్తారు. ఇంగ్లీష్, సంస్కృతం బాగా చెప్పేవారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ కూడా బాగా చెప్పేవారు. లెక్కలు కూడా బాగా చెప్తారు.

1B కి మేడమ్ ఉంటారు. ఆవిడ పేరు కృష్ణ రేఖ. మేడం చాలా బాగా చెప్తారు. లెక్కలు రానివారికి కూడా నేర్పించేస్తారు. అందరితో బాగా మాట్లాడుతారు. మేడం చాలా బాగుంటారు. జడ పొడవుగా ఉంటుంది. చాలా మంచివారు. ఆవిడను పొగిడితే అస్సలు ఊరుకోరు. చదువు విషయంలో చాలా కఠినంగా ఉంటారు. చదవకపోతే అసలు ఊరుకోరు. ఆవిడ సబ్జెక్టు అంటే నాకు చాలా ఇష్టం.

ఇంటర్లోకి వచ్చాక నాకు అల్లరి పెరిగింది. మొదటి సంవత్సరంలో మమ్మల్ని రాజమండ్రి తీసుకువెళ్లారు. బస్సులో చాలా ఎంజాయ్ చేసాము. కళాశాలలో పార్టీ కూడా జరిగింది. అప్పుడు కూడా చాలా బాగుంది. అందరూ దానిలో పాల్గొన్నారు. మర్చిపోయా,పదో తరగతి పరీక్షలు రాస్తున్నప్పుడు మా గదిలో ఒక అమ్మాయి ఉంది. తన పేరు నిహారిక. తనకి నాకు అసలు పడేది కాదు. **చెప్పాలంటే శత్రువులం అన్నమాట**. ఇద్దరూ అసలు మాట్లాడుకోలేదు. కానీ ఒకరంటే ఒకరికి ఇష్టం ఉండదు. తను కూడా చాణిక్యాలోనే చేరింది. అనుకోకుండా మేమిద్దరం మంచి స్నేహితులం అయ్యాము.

అలాగే ప్రసూన అనే అమ్మాయి కూడా చేరింది. తను చాలా మంచిది. మేము కూడా మంచి స్నేహితులుగా ఉంటాము. తను నాతోనే ఎక్కువగా ఉంటుంది. నేను దానితోనే ఎక్కువ ఉండాలి అనుకుంటుంది. మొదటి సంవత్సరం పూర్తి అయింది. నాకు 401 మార్కులు వచ్చాయి. రెండవ సంవత్సరంలో కరోనా వ్యాధి రావడం వల్ల సగం రోజులు ఇంట్లోనే అయిపోయాయి. ఆన్లైన్ క్లాసులు జరిగాయి. తరువాత కళాశాలకు వచ్చాము. నేను సరిగ్గా చదవలేదు. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరిగాయి. నేను బాగా రాసాను. మంచి మార్కులు వచ్చాయి. తర్వాత అసలు పరీక్షలు. నేను అసలు 2A సరిగ్గా చదవలేదు. చాలా భయపడ్డాను ఎలా రాయాలో అని. మిగిలినవన్నీ నాకు బాగానే వచ్చు. నేను చదవట్లేదు అని తెలిసి కూడా అశ్రద్ధ చేశాను. కానీ చివరన బాగానే చదివాను.

కరోనా వలన పరీక్షలు రద్దు అయ్యాయి. మార్కులు వారే ఇచ్చేశారు. నాకు 882 మార్కులు వచ్చాయి. స్కూల్లో నాకు ఒక మార్కు తగ్గితేనే ఏడ్చేసేదాన్ని. ఇప్పుడు ఇలా ఎందుకు మారిపోయానో అసలు తెలియట్లేదు. ***అల్లరి పెరిగింది.*** కాలేజీలో అందరూ నన్ను ఎప్పుడూ నవ్వుతూనే ఉంటావంటారు. అవును కళాశాలలో ఎప్పుడూనవ్వుతూనే ఉంటాను, కానీ ఇంటి దగ్గర ఎంత ఏడుస్తానో ఎవరికీ తెలియదు కదా. నేనునా ఫీలింగ్స్ నిఎప్పుడూ ఎవరితోనూ పంచుకోలేదు. కష్టమైనా, ఆనందమైనా ఎప్పుడూ నాలోనే నేను దాచుకునే దాన్ని. తరువాత సెలవులు వచ్చాయి. మా ఇంటి దగ్గర ఆశ్రిత అనే ఒక అమ్మాయి ఉంటుంది. తనతో కూడా నాకు చాలా జ్ఞాపకాల ఉన్నాయి.

తర్వాత అక్క పెళ్లికి వెళ్ళాను. అక్కడ నాకు తెలియని వారు చాలా మంది పరిచయం అయ్యారు. బాగా సంతోషంగా గడిపాము. ఆ పెళ్ళిలో చాలా కొత్త బంధాలు ఏర్పడ్డాయి. ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపకాలు మిగిలాయి. అక్కడ నుంచి వచ్చాక మా స్నేహితురాలు అంజలి పెళ్ళికి వెళ్ళాను.

తర్వాత గణపవరం డిగ్రీ కళాశాలలో చేరాను. B.Sc.(MPC) తీసుకున్నాను. మొదట్లో ఈ కాలేజ్ కి రావడానికి భయపడ్డాను ఎందుకంటే మన కన్నా సీనియర్లు సూపర్ సీనియర్లు ఉంటారు కానీ వచ్చేసరికి అలవాటు అయిపోయింది. పెద్ద స్థలము. ప్రిన్సిపల్ సార్ చాలా మంచివారు. ఇక్కడ అందరూ బాగానే చెప్తున్నారు. కానీ నేను చదవడం తగ్గించాను. నాకు చదువు తగ్గుతుంది అని తెలుస్తుంది కానీ నేను చదవట్లేదు.

ఇక్కడ తెలుగు, ఇంగ్లీష్ చాలా బాగా చెప్తున్నారు. ఇవి చాలా బాగా అర్థం అవుతున్నాయి. ఇంగ్లీష్ సార్ చదువు విషయంలో చాలా కఠినంగా ఉంటున్నారు. మామూలు విషయాల్లో ఎలా ఉంటారో నాకు కూడా సరిగ్గా తెలియదు. ఎందుకంటే ఆయనతో ఎప్పుడూ మాట్లాడలేదు. అసైన్మెంట్ లు బాగా రాయిస్తున్నారు. ఇంక తెలుగు అయితే అసలు చెప్పనవసరం లేదు. ఆయన చెప్తే అర్థం కాకుండా బహుశా ఎవరికీ ఉండదేమో. ఆయన చాలా బాగా చెప్తారు. అసలు ఇలా నా గురించి రాయమని చెప్పింది కూడా ఆయనే.

సార్ చాలా బాగా ఆదర్శంగా మాట్లాడుతారు. చాలా మంచి మాటలు చెప్తారు. చాలా సరదాగా ఉంటారు మాతో. కానీ చదువు విషయంలో మాత్రం చాలా కఠినంగా ఉంటారు. చాలా ఇన్స్పిరేషన్ గా మాట్లాడుతారు. సార్ చెప్తుంటే నాలో కూడా మార్పు వస్తుందని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే ఇప్పుడు వరకు నాకు చదువు తగ్గిందని చెప్పాను. అంటే చదువు మీద ఆసక్తి తగ్గుతుంది. వేరే విషయాల్లో అంటే అల్లరి చేయడంలో, స్నేహితులతో ఎక్కువ ఉండటంలో ఆసక్తి చూపిస్తున్నాను. కానీ సార్ పాఠాలు, మాటలు వింటూ ఉంటే మళ్ళీ నేను స్కూలు సమయంలో ఎలా ఉన్నానో, అలా మారతానని అనుకుంటున్నాను. అప్పుడు ఎలా చదివానో ఇప్పుడు కూడా అలా చదువుతానని అనుకుంటున్నా.

ఈ కాలేజీలో వారైతే బాగా చెబుతున్నారు. కానీ నేను చదివే దాన్ని బట్టి ఉంటుంది. చూద్దాం ఏమవుతుందో. మా నాన్న మారాలని అనుకుంటున్నాను. మా అమ్మ అంటే నాకు చాలా ఇష్టం. అమ్మ మాట వినాలి. ముఖ్యంగా నేను బాగా చదువుకోవాలి. ***ఎటువంటి దూరాలోచనా, లేకుండా బాగా చదువుకోవాలని మనస్ఫూర్తిగా దేవుడిని కోరుకుంటున్నా*** . కోరుకోవడానికేమీ లేదనుకోండి. ఆ దేవుడు ఏం చేస్తాడు. అంతా నాచేతుల్లోనే ఉంది. బాగా చదువుకుంటానని నేనైతే అనుకుంటున్నాను. చూద్దాం ఏమవుతుందో.

**వేమన పద్యాలు**

**అల్పసుఖములెల్ల నాశించి మనుజుండు**
**బహుళ దుఃఖములను బాధపడును**
**పరసుఖంబు నొంది బ్రతుకంగ నేరఁడు**
**విశ్వదాభిరామ వినర వేమ!**

**అల్పుఁ డెపుడు బల్కు నాడంబరము గాను**
**సజ్జనుండు బలుకుఁ జల్లగాను**
**కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?**
**విశ్వదాభిరామ వినర వేమ!**

## బానిస శృంఖలాలు

డా.మహేందర్ కట్కూరి. Teacher
T.S Model School &Junior College
Zaffergadh MD Janagaon Dt.
Telangana –506316
Mobile:096184 47209

చిరునామాలేని
సృష్టి కర్తలు
చిరకాల చరిత్ర బద్ధ శత్రువులు
తలలు నరకబడి
తెగిపోతున్నా...
మళ్ళీ అతికేసుకునేవాళ్ళు
చూపుతో చీకట్లను
చంపగలవాళ్ళు
సైద్ధాంతిక గూడులేక
ఎతలకొలిమిలో
మాడిపోయి
కథాగీతిలా
మిగిలి పోయి...
నిగ్గదీసే...
జాతిలు
సిగ్గులేని బ్రతుకులైనై.
నీలో నువ్వు తొంగిచూడు..
నీకు నువ్వు నచ్చవు..
వేలయేళ్ళ గులాంగిరి
కూడుకోసమైపాయె
ఇంతసదివిన..
నీ తెలివి విలువ
ఇశ్శూరుమనవట్టే..
నువ్వు తెల్సిన బాపన రెడ్డెల్మలు.
డబ్బుకైదేళ్ళు నిన్ను కొనబట్టే...
నీ బత్కుల

హక్కులు ఏడ కుదువబెట్టినవో మర్సినవా..??
మల్లె మానిక్యమని పొగడంగ ...
అపర శక్తివంతుడని ఆఫరివ్వంగ..
భుజంమీ్మద చెయ్యేసి
★నువ్వులేనిది నేను లేననే మాటకి★
యేంళ్ళ తరబడి ఊడిగంజేస్తుంటివి.
ఎంతమూర్ఖ
మహానుభావుడివో..
★ఎందుకు కొరగాని..★
★బహుజన సుట్టమా..★
బందూమూకును మించిన ధైర్యాన్ని చెంచాగిరిగ
మార్చుకుంటివి.
బహుదూర మహా ప్రయాణాన్ని
బజారెక్కనీయక హీనంజేస్తివి.
ఏకఐక్యతా పోరుతో..
తరతరాల బానిసత్వవిముక్తి చేయాల్సినట్టినీవు
భవితరాలనుసైతం
భూమిన
పాతరేస్తుంటివి.
ఆదిపత్య అధికారఅహంకార
బజనచేసి గొప్పోడివి కాకపోతివి.
బహుజన జాతికి ద్రోహంజేసి హీనస్థితికి దిగజారకపోతివి.
★ఎందుకు కొరగాని★
★నీ బత్కు మారాలని★
ఐదుకో పదికో అమ్ముడు పోతుంటే
ఓటు బానిస శఖలమై పోతుంది
నోటు ఆకర్షితమై అమ్ముడైతుంది

**అణువు గాని చోట అధికులమనరా దు**

**కొంచెముండుటెల్ల కొదువ కాదు**

**కొండ అద్దమందు కొంచెమై యుండదా**

## 'To Be or Not To Be'



Dr. T. Akkiraju, Lecturer in English
S.CH.VPMR Govt. Degree College
Ganapavaram, Eluru Dt.AP-534198
MobileNo:9492606341

I wonder off and on who I am
But I know not
I think now and then what I am
In this eternal world
But I know not;
I have in my mind what I know not
But they dog me every minute
For their good ends;
Minute is not in my hand,
For minute is my life in its infinitude
What is this paradox? I know not
But I endeavour to be in this mystery;
I wish to cherish it.

**(these lines are scribbled on 30th Sept. '90 when I was in PG I year)**

### వేమన ఆణిముత్యాలు

ఉప్పు కప్పురంబు నొక్కపోలికనుండుఁ
జూడఁ జూడ రుచుల జాడ వేఱు
పురుషులందు పుణ్య పురుషులు వేఱయా
విశ్వదాభిరామ వినర వేమ!

**ఉప్పుచింతపండు వూరిలోనుండగా**

ఉప్పుచింతపండు వూరిలోనుండన
తాళకంబెరుగరో, తగరంబు నెరుగరో
విశ్వదాభిరామ వినురవే

## సాలు సాలుకీ

చింతా అప్పల నాయుడుపార్వతీ పురం, మన్యం జిల్లా,ఆంధ్ర ప్రదేశ్.
మెయిల్: chintaappalanaidu60@gmail.com
మొబైల్: 9441713185

నీ నాగలి సాగిపోతున్టే
నీ కాళ్ళ సుట్టూ
వోలిన కొంగలు
వొలికిన ముత్యాల్లా గుండవూ
నీ నోట ఊరినవన్నీ
పంట ఊసులే
ఏరెనకాల
కఱ్రపట్టుకోని నువ్వు కదిలితే
కరువు కాటికెళ్ళడం ఖాయం
చెప్పులెరగని నీ పాదాల చప్పుడు
ఎలాగ పసిగడతాయో
పిట్టల తీపి కూతలు
నీకు స్వాగతాలే
బాడీ జేబులో
భద్రంగా దాచిన
సుట్టతీసి అగ్గిపుల్ల అంటించితే
తలసుట్టూ తపనలు
తర్లిపోతాయి
గంట గంటకూ
పార్టీల కండువాలు
మార్చే పని నీకు లేదు
తుండు గుడ్డే నీకు కండువా
కరువును ఎంట తగలడం
నీ ఎజెండా
పండించిన పంటే
నీ పార్టీ జెండా.

# వాడుక భాషకు వేడుక గూర్చిన గిడుగు

కిలపర్తి దాలి నాయుడు కవి, రచయిత, విశ్లేషకుడు

మనిషి అర్థవంతమైన ధ్వనులతో ఏర్పాటు చేసుకున్నదే భాష. ఆదిమానవుని సైగల భాషలో తొలి అభిప్రాయాలను వ్యక్తం చేసే వాడు. తదుపరి ధ్వనులతో భావవ్యక్తీకరణ జరిగింది. తదుపరి అర్థవంతమైన ధ్వనులతో ఒక ప్రత్యేక ప్రాంతంలో నివసించే జన సమూహం వారి అభిప్రాయాలకు మాధ్యమంగా భాష ఏర్పడింది. అది మనిషి ప్రయాణంతో పాటు వివిధ ప్రదేశాలలోనికి ప్రయాణం చేసి అక్కడ స్థానికతతో మమేకమై అనేక మార్పులకు లోనై ప్రాంతీయ భాషలుగా మారే పరిణామానికి దారితీసింది. అప్పుడు అనేక భాషా కుటుంబాలు ఏర్పడ్డాయి. సంస్కృతం, గ్రీక్, లాటిన్ భాషా సమూహాలు మధ్యావర్తం నుంచి వలసలుగా ప్రయాణం చేసాయని అంటారు భాషావేత్తలు. భాషలు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క సాహితీ సంస్కృతులను సృష్టించాయి. భారతదేశంలో జన భాష ఒకటి ఉండగా సంస్కృత భాష రాజాస్థానలో పీఠం వేసుకొని కూర్చుంది. ప్రజలు మాట్లాడే భాషకు ప్రభువుల పోషణ కరువయ్యింది. ఇక తెలుగు భాష ద్రావిడ భాషా కుటుంబాలలో పుట్టినప్పటికీ

సంస్కృత భాషా కుటుంబంలో పెరిగినందున అత్యధిక పదజాలాన్ని తనలో కలుపుకొని విస్తరించింది. ఇక్కడతో ఈ చర్చను ఆపి తెలుగు భాష వాడుక భాషగా లేఖనంలో దాన్ని ప్రస్తానాన్ని కొనసాగించడానికి గిడుగు రామ్మూర్తి గారి ఉద్యమస్ఫూర్తిని మనం స్మరించుకోవలసిన అవసరం ఉంది. 1863లో పర్వతాల పేటలో పుట్టిన శ్రీ గిడుగు రామ్మూర్తి గారు తెలుగు భాష పై విశేషమైన పట్టు సాధించడంతో పాటు సంస్కృతం ఆంగ్లంలో కూడా వారు ప్రావీణ్యులు. గురజాడ సహాధ్యాయిగా చదివిన గిడుగు రామ్మూర్తి గారు ఏట్సు దొర ప్రశ్నతో ఒక్కసారి మాట్లాడే భాషను వ్రాయటంలో ఉన్న ఇబ్బంది ఏమిటి? అన్ని అంశాలు గ్రాంథిక భాషలోనే వ్రాయడం ఎంతవరకు సమంజసం. దాని ప్రయోజనం కూడా కేవలం సాహిత్యానికే గాని సామాన్య ప్రజలకు ఆ భాష ఎంత వరకు అందుబాటులో ఉంటుంది. అనే ఆలోచనలో పడ్డారు.

బ్రిటిష్ వారి కాలంలో ఏట్సు దొర సర్కారు జిల్లాలకు విద్యాశాఖ అధికారిగా వచ్చారు. శ్రీ దొరగారు తెలుగు భాషలో మాట్లాడే భాష వ్రాసే భాష రెండు రకాలుగా భాష యొక్క స్వరూపం కనిపిస్తుందని ప్రభుత్వానికి తెలియజేశారు. అంతేగాక వేరువేరుగా ఎందుకు ఉన్నాయి అన్న ప్రశ్న ఉదయించగానే అప్పటి తెలుగు పండితులు శ్రీ అయ్యంగారితో ఈ విషయాన్ని చర్చించారు. అయ్యంగారు శ్రీ గిడుగు రామ్మూర్తి గారి పేరు సూచించగా గిడుగు రామ్మూర్తి గారు ఈ ప్రశ్నతో వ్యవహారిక భాషా ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

ఆనాటి పండితులు తెలుగును వ్రాయవలసి వస్తే గ్రాంథిక భాషలోనే ఉండాలని వేదం వెంకటరాయ శాస్త్రి లాంటి వారు రామ్మూర్తి గారికి వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభించారు. అంతేగాక గిడుగు వారిని, గురజాడ వారిని, అయ్యంగారిని, ఏట్సు దొరని భాషను పాడు చేస్తున్న వారిగా వారిపై దుష్ట ప్రచారం చేయడం ప్రారంభించారు. కానీ రామ్మూర్తి గారి పరిశీలన పరిశోధన చాలా ఘనసీయమైంది. ఎలాంటి పండితులు కూడా శుద్ధ గ్రాంథికంలో రాయలేదని వారి కాలమునాటి వాడుక భాషాపదాలు కొన్నైనా వ్రాయకుండా ఉండడని నిరూపించ ప్రయత్నం చేశారు. అందుకు గంజాం నుంచి కాశీపీఠం వరకు పోరాటం జరిపారు. ప్రముఖుల గ్రాంథిక భాషలోనే వాడుక పదాలను జాబితాగా తయారు చేసి సభలలో ఓటంకించారు. వీరి ప్రభావంతో శ్రీ వీరేశలింగం పంతులుగారు ఆంధ్ర పత్రిక

సంపాదకులు శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు గారు, కృష్ణా పత్రిక సంపాదకులు శ్రీ ముట్నూరి కృష్ణారావు గారు ప్రభావితులైనారు. నేను సాహిత్యానికి వ్యతిరేకిని కాను.

దయనందిన జీవితంలోఉద్యమాలు చేయటానికి నూతన విషయాలైన విజ్ఞాన శాస్త్రం భూగోళ శాస్త్రం గణితం వంటి ఆధునిక విజ్ఞాన శాస్త్రాలను పట్టించడానికి గ్రాంథిక భాష అణువుగా ఉండదు. సాహిత్యానికి అది ఇచ్చినంత సొబగు మాధ్యమ భాషగా, లేదా జన వ్యవహారికంగా ఇతర విషయాలను తెలియజేయడానికి సహకరించదని తెలిపారు. అంతేగాక నూతన పాఠ్యపుస్తకాల ముద్ర కూడా చేయించారు. ఉపాధ్యాయులకు శిక్షణను కూడా ఆ రోజుల్లో గిడుగు వారు అందజేయడం విశేషం. కానీ పండిత మండలి ఆమోదం లేకపోవడం వ్యతిరేక పవనాలు వీచడం అది కార్యరూపం దాల్చక విద్యార్థులకు అందలేదు. తదనంతరం చాలామంది కవి పండితులు ప్రభావితం చెందారు. వారిలో పురిపండ అప్పలస్వామి వంటి వారు ఉన్నారు. పురిపండ, పురిపండ రామాయణం వ్రాయడానికి గిడుగు వారి ప్రభావమే ముఖ్యం.

తదుపరి కందుకూరి వారు తమ రచనలను, నవలలను శిష్ట వ్యవహారిక భాషలో అందించారు. గురజాడ అప్పారావు గారు కన్యాశుల్కం నాటకం వ్రాసి వాడుక భాష, వ్యవహార వ్యాప్తిని, సంఘ సంస్కరణ నేతృత్వంలో ముదిరించి నాటకం ద్వారా అటు భాషను ఇటు సంఘంలో ఉన్న దురాచారాలను ఏకకాలంలో ఖండించారు. తదనంతరం 1975లో విశ్వవిద్యాలయాలు కూడా పాత్రికేయ భాషలో, లేదా శిష్ట వ్యవహారిక భాషలో పాఠ్యపుస్తకాలను ముద్రించడానికి పూనుకున్నాయి. నేటి వాటి ఫలితమే ప్రజల భాష వ్రాయటానికి కావలసిన స్వరూపాన్ని సంతరించుకుంది. ఇది శ్రీ గిడుగు రామ్మూర్తి గారి కృషి. ఈ ఉద్యమంలో భాగంగా ఆయన తీవ్రమైన అనారోగ్యానికి గురై చెవులు వినబడని దుస్థితికి వచ్చారు. వీరి భాషా సేవలో సవర భాష పాఠ్యపుస్తకాల తయారీ, సవర భాషా కోశాల తయారీ చాలా ముఖ్యమైన భాషా సేవలుగా ఆనాటి బ్రిటీష్ వారి చేత ప్రశంసించబడించబడ్డాయి. "రావు బహదూర్", కైసర్ –ఇ– హిందూ వంటి బిరుదులను పొందారు. ముండా గిరిజన తెగకుకి చెందిన సవర భాషను బ్రతికించి వాచకాలు తయారు చేసి వారి భాషలోనే వారికి చదువు చెప్పించటానికి సొంత డబ్బులను ఖర్చుపెట్టిన ఓ గొప్ప సంఘ సంస్కర్త. వీరి జననీ జనకలు వీర్రాజు వెంకటమ్మలు గొప్ప సంస్కర్తనే, గొప్ప సంతానాన్ని తెలుగుదేశానికి అందించారు.

శ్రీ గిడుగు రామ్మూర్తి గారి కుమారుడు శ్రీ గిడుగు సీతాపతి కూడా తండ్రి బాటలోనే ప్రయాణించి భాషా సేవ వ్యాప్తిని గావించారు. విశేషమేమిటంటే రామ్మూర్తి గారికి వారి కుమారుడు సీతాపతికి ఆంధ్ర విశ్వవిద్యాలయం కళా ప్రపూర్ణ బిరుదుతో సత్కరించడం. ఒక కుటుంబంలో ఇద్దరు కళాపూర్ణులుండడం వారి సేవాత్పరతకు నిదర్శనం కదా!

నేడు మాతృభాషలను బ్రతికించుకోవడం ప్రజల కర్తవ్యం. అందుకు చేయవలసిన సేవ వారు ఇంటా బయట మాతృ భాషలోనే మాట్లాడడం. మన ప్రాంతంలో మన భాష ద్వితీయ భాషగా, అన్యభాషగా క్రిందకు దిగజారకుండా చూసుకోవలసిన బాధ్యత పౌరులుగా మనదే. భాష నశించడం అంటే సంస్కృతి నశించడం. సంస్కృతి నశించడం అంటే ప్రజలు బానిసత్వంలోనికి ప్రయాణం చేయటమే. కాబట్టి మాతృభాషల పరిరక్షణ మన కర్తవ్యం.

## అతను అతను లాంటి కథకుడే



టి.శంకర గోపాలయ్య, తెలుగు శాఖాధ్యక్షులు
DGR ప్రభుత్వ డిగ్రీ కళాశాల తాడేపల్లిగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-534
మొబైల్: 9492638547

మంచి కథలు ఎట్లా ఉంటాయి ? అనే ప్రశ్న వేసుకుంటే అవి చదివాక మనసులో ఒక అలజడి రేగాలి, అనుభూతులు రేపాలి. జీవితం వాసన తగలాలి. వీలైతే కళ్ళు చెమ్మ కావాలి. పెదవులు సన్నగా విచ్చుకోవాలి. బాధ కలగాలి. కాసేపు ఊపిరి ఆగి మళ్ళీ ప్రవేశించాలి. తేరుకోవాలి. తేటపడాలి. ఇప్పటి కథలు సమకాలీన సమాజానికి దర్పణాలుగా ఉండాలి. జీవితం, కథ వేరు కాదు. కథే జీవితం, జీవితమే కథ. మొదటి వాక్యంలో చూపు పెట్టగానే ఆ చూపు అలా చివరి వాక్యం వరకు వెళ్లగలిగితే ఆ కథకుడు విజయం పొందినట్టు. ఆ పాఠకుడు తృప్తి చెందినట్టు.

పాఠకుడికి తృప్తి ఎప్పుడు కలుగుతుంది? ఆ కథలో ఉన్న పాత్రలతో పాఠకుడు మమేకం కావాలి. ఆ పాత్ర తాలూకు భావా వేశాలు మనస్తత్వాలు, ప్రవర్తన తీరును ఆవిష్కరించే బాధ్యతను రచయిత సరిగా చేసినప్పుడు పాఠకుడిలో జరగాల్సిన భౌతిక, మానసిక చర్యలు జరిగిపోతాయి.

కథకుడు కేవలం సంఘటనకు పరిమితం కాకుండా కార్యకరణ సంబంధాలు విశ్లేషించగలగాలి. ఆల్టర్ ఈగో వేణుగోపాల్ మొదటి కథా సంపుటి. ఇందులో 13 కథలు ఉన్నాయి. ఈ కథల వయస్సు దాదాపు 5 సంవత్సరాలు. 10 కథల్లో సర్వసాక్షి కోణం కనిపిస్తుంది. రచయితకు అన్ని తెలుసు .మనకు చూపిస్తూ ఉంటాడు. వెంట తీసుకుని వెళుతూ ఉంటాడు. తెలుగు కథ సర్వసాక్షి కోణంతోనే ప్రారంభమైంది. ఇందులో కథకుడికి మంచి సౌలభ్యం ఉంటుంది. వ్యాఖ్యానాలు చేయొచ్చు. సందేశాలు ఇవ్వచ్చు.

ఈ కథా సంపుటి కిరాయి కథతో ప్రారంభమవుతుంది. ఈ కథలో ఆటో డ్రైవర్ కథను నడిపిస్తాడు. అతనిలోకి ఆరోజు ఎలా బతకాలో దీర్ఘాలు తీసే భార్య ప్రవేశిస్తుంది. బ్రతకడం నేర్చుకున్న అంబులెన్స్ డ్రైవర్ అరవింద్ దూరతాడు. చెరోవైపు చేరి ఆటో డ్రైవర్ని అమానవీయంగా మారుస్తారు. కథ చదివే పాఠకుడికి కోపం వస్తుంది. శవాన్ని ఒడిలో పెట్టుకున్న ముసలావిడని చూసి దుఃఖం వస్తుంది. పోలీసులు, డాక్టర్ల చర్యలను చూసి ఉద్రేకం కలుగుతుంది. ముసలావిడ అడివి మా సెద్దది అంటుంది. నిజానికి మా చెద్దది ఏదో రచయిత ఈ కథకు శీర్షిక ద్వారానే కొంత సూచన చేశాడు. కథ ద్వారా ఇంకాస్త చెప్పాడు.

ఈ కథకుడు సామాజిక గమన సూత్రాలను వదల్లేదు. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని నిర్లక్ష్యం చేయలేదు. సమాజాన్ని చాలా స్పష్టంగా పరిశీలించే గుణం మనకు అడుగడుగునా కనిపిస్తుంది. మానవ సంబంధాల విధ్వంసాన్ని పరిశీలించాడు. ఆ విధ్వంసాలను చాలా నేర్పుతో చెప్పాడు. లేకపోతే కథ కూలిపోతుంది, వ్యాఖ్యానంగా మిగిలిపోతుంది. తనకు తెలియంది ఏది రాయకపోవడం ఈ కథకుడి విజయానికి మూల సూత్రం.

పరువు హత్యలు అనే కథ ఉంటుంది. నిజానికి ఈ కథను చెప్పులు నడిపిస్తాయి. పచ్చ కాకి అనే కథ ఉంటుంది. చిట్టిమల్లు అనే కోడిపుంజు ఈ కథను ముందుకు తీసుకుపోతుంది. సహజాతం అనే కథ ఉంటుంది. ఈ కథకి చిరుత వేగాన్ని తెస్తుంది. జింక చుట్టూ తిరిగి ఆశ్చర్యపరిచే ముగింపుతో సాగుతుంది. చెప్పులు, కోడిపుంజు, చిరుత, జింక వీటికి సమాంతరంగా డేవిడ్ రాజు, చిట్టి, పాత్రల చిత్రణ ద్వారా కథకుడి హృదయం దొరుకుతుంది.

జంతువుల ద్వారా కథ నడపడం భారతీయ కథల్లో ఎప్పటినుంచో ఉంది. కానీ జీవులపై జరిగే హింసను వేణు ప్రభావవంతంగా ఆవిష్కరిస్తూనే మనుషుల కుటిల కర్కశ విధానాల్ని ప్రశ్నించాడు.

వేణు తన కథల్లో స్థల, కాలాలను సమర్థవంతంగా వినియోగించుకున్నాడు. వినియోగించడం కాదుగాని అలా రాయడమే పాఠకుడికి చేరువుగా చేస్తుంది. ఒక చిన్న సంఘటన ఆధారంగా రాసే కథల్లో మానవ జీవితంలోని వైరుధ్యాలను చూపగలిగే సంపత్తి వేణువులో ఉందని ఈ కథలు నిరూపిస్తాయి. పానీ రెమిడీసీవర్ కథలు, కరోనా కాలపు విధ్వంసాలను కళ్ళకు కట్టిన కథలు మనుషుల్లో ఉండాల్సిన అంతఃసౌందర్యం గురించి పానీ కథ చర్చిస్తుంది.

మెడికల్ మాఫియా, మత వ్యవహారాలు ఆ వెనక ఉండే తంతు ఈ రెండు అంశాలను జెమిలీగా చర్చించిన కథ రెమిడీసీవర్. ఈ కథలో ముగింపు వాక్యం ఇలా ఉంటుంది తిరిగి వచ్చిన వెంకయ్య నేలను తవ్వడం మొదలెట్టాడు. ఇలాంటి తవ్వకం గురించే ఈ రచయిత వేదన చెందుతున్నాడు. జరగాల్సిన తవ్వకాలు ఎక్కడ జరగాలో ఆలోచించమంటున్నాడు. సామాజిక వ్యక్తిగత జీవితాల్లో ఎప్పటికప్పుడు జరుగుతున్న మార్పుల్ని ఈ కథకుడు గుర్తించాడు. గుర్తించి ఊరుకోలేదు, తేరుకోమంటున్నాడు.

ఈ కథకుడి చూపు స్పష్టంగా ఉంది. తాజాగా ఉన్నాడు. ఎక్కడ ఏ దృశ్యం కనిపించిన దాన్ని కథను చేయగల నైపుణ్యం ఉంది. జీవన పోరాటంలో చివరి వరకు నిలబడ్డానికి ఆత్మవిశ్వాసం కావాలి. జానపద కళలు సంప్రదాయాలు అస్తమిస్తున్న వేళ ఇద్దరు జానపదులు బతుకుతూ ఆడే ఆటను బతకాటగా మలిచిన విధానం ఇతని కథ సంవిధాన సూత్రాన్ని పట్టి చూపుతుంది. ఎద్దు గిట్టలు కథ ఈ సంపుటిలో విభిన్నమైంది. పరిణతి చెందిన కథకుడు అని నిరూపించిన కథ. ఇసుకరేణువు, నది, ఎద్దుగిట్టలు ఈ కథ లోని పాత్రలు. వాటితో కథ నడిపిన తీరు మనల్ని ఆశ్చర్య పరుస్తుంది. ఈ కథకి మూల సూత్రం పర్యావరణం. అభివృద్ధి, అత్యాశల పేరు మీద నాశనం అవుతున్న మన నేల తల్లి ఆవేదనను వేణు చక్కగా ఆవిష్కరించారు.

వేణుకి వాక్య నిర్మాణం మీద శ్రద్ధ ఉంది. భాషను సరిగా ఉపయోగించుకున్నాడు. భావ ప్రకటన బలంగా ఉంది. అసురవేదం కథలో మాండలిక భాషను ఉపయోగించడం ఆ కథకు వన్నె తెచ్చింది. పదాల నడకలో అశ్రద్ధ ఉంటే కథ ధ్వంసం అయిపోతుంది. ఈ కథకుడు భాష విషయంలో బాధ్యతగా కనిపిస్తున్నాడు. కొన్ని నీతి సూత్రాలు చెప్పేసి కథను అల్లే గుణం లేకపోవడం ఆరోగ్యకర పరిణామం.

"చెవి నుండి గడ్డం వరకు ఉన్న దవడ ఎముక రంజాన్ నెలవంకలా ఉండేది" "సుబ్బారావుకి చీకటంతా చేతికంటుకున్నట్టు ఉంది.” "ఆకలి కంటే గొప్ప శత్రువు డబ్బు కంటే గొప్ప మిత్రుడు లేరు."ఇలాంటి వాక్యాలు కొత్తగా అనిపించాయి.వేణు పాత్రల్ని బాగా డీల్ చేయగలడు. దృశ్యాలను గుండెల్లోకి పంపగలడు.

ముఖ్యంగా అతను కాలక్షేపం కోసం కథ రాయలేదు. ఆల్టర్ ఈగో కథ ముగింపు లో శ్రీనివాస్ కి ఆల్టర్ ఈగో ఉంది అని ప్రకటించకుండా ఉంటే బాగుండేది. కొన్ని కథల్లో మధ్య మధ్యలో రచయిత జోక్యం ఎక్కువ అయినట్టు అనిపించింది.ఒక పాఠకుడిగా వేణు నుండి నేను ఇంకొన్ని ఆశిస్తున్నాను. ఆజాబితా ఇలా ఉంది.

1. పాత వాసన ఉన్న వాక్యాలు వదిలేయాలి. 2. ముగింపుల దగ్గర పాఠకుణ్ణి గుర్తు పెట్టుకోవాలి

3. అక్కడక్కడా పాఠకుడి ఆలోచనల్ని బద్దలు కొట్టాలి. 4. ప్రారంభాలు మరికాస్త పదునుగా ఉండాలి

5. వేణు తనని తాను శోధించు కుంటూ, కథల స్థాయిని పెంచాలని ఆశిస్తున్నాను.

# బహుముఖ ప్రజ్ఞాశాలి – అడివి బాపిరాజు



బి వెంకట రావ్ ,సంఘ సంక్షేమ శాఖ శాఖాధ్యక్షులు,
S.CH.VPMR ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం,
ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-534198
మొబైల్: +91 9440159135

అడివి బాపిరాజు కవి, నవలాకారుడు, చిత్రకారుడు, ఉపాధ్యాయుడు, కళా దర్శకుడు, నాటక రచయిత,న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, సంపాదకుడు. బాపిరాజు గారు పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరంలో **అక్టోబర్ 8,** 1895 న ఒక నియోగి బ్రాహ్మణ కుటుంబములో కృష్ణయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. భీమవరం హైస్కూలులో చదివి, రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ లో బి.ఏ చదివి, మద్రాస్ లా కాలేజ్ లో బి.ఎల్ పట్టం పొంది, కొంతకాలం న్యాయవాద వృత్తి నిర్వహించిన తరువాత తన ఇతర వ్యాసంగాలలో కృషిని సాగించడానికి ఆపనిని విరమించారు.

తెలుగు దేశమంతటా విస్తృతంగా ప్రచారంలోనున్న బావా బావా పన్నీరు పాట ఈయన వ్రాసిందే. సన్నిహితులు, సమకాలీన సాహితీవేత్తలు ఈయన్ని ముద్దుగా; బాపి బావ అని పిలిచేవారు. 1922లో సహకార నిరాకరణోద్యమంలో ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించాడు. తన జైలు జీవితానుభవాలను తొలకరి; నవలలో పొందుపరచారు.

1934 నుండి 1939 వరకు బందరు నేషనల్ కాలేజిలో అధ్యాపకునిగా పని చేశారు. 1944లో హైదరాబాదు నుండి వెలువడే తెలుగు దినపత్రిక మీజాన్ సంపాదకునిగా పని చేశారు. తరువాత విజయవాడ ఆకాశవాణి రేడియో కేంద్రంలో సలహాదారునిగా ఉన్నారు. నవ్య సాహిత్య పరిషత్స్థాపించినవారిలో బాపిరాజు ఒకడు. చిత్రకళను నేర్పడానికి గుంటూరులో ఒక ఫౌండేషన్ ప్రారంభించారు.

తెలుగు సాహిత్యం కావ్యాల స్థాయిని దాటి కవితలూ, కథలుగా రూపాంతరం చెందుతున్న కాలం అది! సహజంగానేభావకుడు అయినా బాపిరాజు తన సృజనకు మార్గంగా సాహిత్యాన్ని ఎన్నుకొన్నారు. ఒక పక్క న్యాయవాద వృత్తినిసాగిస్తూనే సాహిత్యం సృష్టించసాగారు. కొన్నాళ్లకు పూర్తిగా సాహిత్యానికే అంకితమవ్వడం కోసమో, వృత్తిరీత్యాఅబద్ధాలు చెప్పడం ఇష్టం లేకపోవడం చేతనో... న్యాయవాద వృత్తిని వదిలి బందరు నేషనల్ కాలేజిలోఅధ్యాపకునిగా ఉద్యోగాన్ని చేపట్టారు. సాహిత్యం పట్ల బాపిరాజుకి అభిరుచి ఉండవచ్చుగాక. కానీ ఆ అభిరుచి పాఠకులని మెప్పించింది మాత్రంనారాయణరావు నవలతోనే! 1934లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు నిర్వహించిన నవలల పోటీలో ఈ నవల ప్రథమస్థానాన్ని పొంది ఒక్కసారిగా తెలుగు పాఠకుల దృష్టిని ఆకర్షించింది. ఆ పోటీలో విశ్వనాథ వేయిపడగలతో పాటుగా నారాయణరావు నవల ప్రథమ బహుమతిని పొందడం విశేషం.

ఆనాటి సామాజిక పరిస్థితులు, స్వాతంత్ర్య ఉద్యమం, ఆధునిక భావాలు, మనుషుల మనస్తత్వం, జమీందారీ బేషజాలు... అన్నింటినీ రంగరించి వెలువరించిన నారాయణరావు నవలని తెలుగు నవలా సాహిత్యంలో ఒక మైలురాయిగా భావిస్తారు. నారాయణరావు వంటి సాంఘిక నవలలే కాదు... గోనగన్నారెడ్డి, హిమబిందు, అంశుమతి, అడవిశాంతిశ్రీ వంటిచారిత్రక నవలలూ బాపిరాజు గారి కలం నుంచి వెలువడ్డాయి. వీటిలో కొన్నింటిని ఆయన మీజాన్ పత్రిక సంపాదకునిగా ఉన్నప్పుడు అందులో ధారావాహికగా వెలువరించారు.

తెలుగులో తొలి సీరియల్ రచయిత బాపిరాజే కావచ్చు. ఆయన రచనలలో వర్ణన ఎక్కువగా ఉంటుందన్న విమర్శ వినిపిస్తూ ఉంటుంది. కొన్ని గ్రంథాలలో సమాసభూయిష్టమైన పదజాలం ఎక్కువన్న ఆరోపణా లేకపోలేదు. బాపిరాజు గారు స్వతహాగా భావకుడు... ఆపై కవి! దాంతో ఆయన రచనల్లో వర్ణన కనిపించడం చిత్రమేమీ కాదు కదా! పైగా ఆ వర్ణన కోసమే ఆయన రచనలను అభిమానించే పాఠకులూ లేకపోలేదు. ఇదంతా బాపిరాజుగారి నవలల గురించి ప్రశస్తి. ఆయన కవితలూ అందుకు తీసిపోయేవేమీ కాదు. ముఖ్యంగా శశికళ పేరుతో ఆయన వెలువరించిన కవితలని ఎంకిపాటలు, కిన్నెరసాని పాటల స్థాయిలో నిలపవచ్చు.

'సృష్టి అంతా నిశ్చలమ్మయె – తుష్టి తీరక నేను మాత్రము
కాలమంతా నిదుర పోయెను – మేలుకొని నేనొకడ మాత్రము!
మినుకు మినుకను తారకలలో – కునుకులాడెను కటిక చీకటి
కన్ను మూసిన పూల ప్రోవుల – తెన్ను తెలియని గంధ బాలిక!' (మేలుకొలుపు – శశికళ)


వంటి అద్భుతమైన భావాలు శశికళలోని ప్రతి కవితలోనూ పలకరిస్తాయి. ఈ కవితలతో పాటుగా 'హంపి శిథిలాలు' వంటి అరుదైన కథలు, 'ఉషాసుందరి' వంటి నాటికలు బాపిరాజు సృజనకు అద్దం పడతాయి.

బాపిరాజు కేవలం రచయిత మాత్రమే కాదు... గొప్ప చిత్రకారుడు కూడా! ఆయన గీసిన తైలవర్ణ చిత్రాలెన్నో ప్రముఖ మ్యూజియంలలో కొలువుతీరాయి. విశ్వనాథ సత్యనారాయణ రాసిన కిన్నెరసాని పాటలకు సైతం బాపిరాజుచిత్రాలను అందించారు. ఆ అభిరుచితోనే కొన్ని చిత్రాలకు కళాదర్శకునిగా కూడా పనిచేశారు. అలా తెలుగునాటతొలి కళాదర్శకుడిగా నిలిచారు. పైన పేర్కొన్నవన్నీ కూడా బాపిరాజు సృజనను ప్రతిబింబించే విషయాలు.

ఇక ఆయన వ్యక్తిత్వమూ అంటే ఉన్నతమైనదని అంటారు ఆయనను ఎరిగినవారు. స్వాతంత్ర్య సంగ్రామంలో భాగంగా ఆయన రెండు సార్లు జైలు పాలయ్యారన్న విషయం చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు. బాపిరాజుగారి భార్య నరాల వ్యాధితో బాధపడుతూ ఉండటం వల్ల పిల్లల ఆలనాపాలనా కూడా ఆయనే గమనించేవారట. ఉపాధ్యాయునిగా ఉన్నప్పుడు అప్పటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఉండేవారని చెబుతుంటారు. ఇలా సాహిత్యపరంగా, సామాజికంగా, వ్యక్తిగతంగా అడివి బాపిరాజు ఏర్పరుచుని నడిచిన బాట. తెలుగునాట ఓ సాహిత్య ప్రస్థానంగా మిగిలిపోయింది. బాపిరాజు గారు చిత్రించిన శబ్ద బ్రహ్మ అనే చిత్రం డెన్మార్కు ప్రదర్శనశాలలో ఉంది.

**కాయగూరలుతిని కాషాయవస్త్రముల్**
**బోడినెత్తి గలిగి పొరయుచుండ్రు**
**తలలు బోడులైన, దలఁపులు బోడులా**
**విశ్వదాభిరామ వినర వేమ!**

## కొడవటిగంటి కుటుంబరావు




**కొడవటిగంటి కుటుంబరావు** (1909 అక్టోబర్ 28 1980 ఆగష్టు 17), ప్రసిద్ధ తెలుగు రచయిత, హేతువాది. కొకు గా చిరపరిచితుడైన ఆయన తన యాభై ఏళ్ళ రచనా జీవితంలో పది పన్నెండు వేల పేజీలకు మించిన రచనలు చేసాడు. చందమామ పత్రికను చందమామగా తీర్చిదిద్దిన ప్రముఖులలో ఆయన అగ్రగణ్యుడు. సమకాలీన మానవ జీవితాన్ని పరామర్శించి, విమర్శించి, సుసంపన్నం చేసేదే సరైన సాహిత్యంగా ఆయన భావించాడు.

ఈయన గుంటూరు జిల్లా, తెనాలి లోని ఒక మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. తెనాలిలో పాఠశాలచదువు 1925 వరకుసాగింది. కొడవటిగంటి కుటుంబ రావు చిన్నవయసులోనే 1914లో తండ్రీ, 1920 లో తల్లీ మరణించడంతో మేనమామ వద్ద పెరిగాడు. ఆయన చిన్నతనం గ్రామీణ జీవితంతో పెనవేసుకుపోయింది. కవీ, రచయితా అయిన అన్నయ్య వెంకటసుబ్బయ్య ద్వారా కొకు సాహితీ రంగప్రవేశం జరిగింది. ఆ కాలంలోనే ఆయనకు పాశ్చాత్య సాహిత్య పరిచయమూ జరిగింది.

పదమూడేళ్ళ లేత వయసులోనే కొన్ని పద్యాలు, ఒక అసంపూర్ణ థ్రిల్లరు నవలను రాసాడు. అయితే కొద్ది కాలంలోనే వాటిని వదిలిపెట్టేశాడు. 1925 లో ఉన్నతవిద్య పూర్తికాక మునుపే 11 ఏళ్ళ పద్మావతితో ఆయన పెళ్ళి జరిగింది. 1925 నుండి 1927 వరకు గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో ఇంటర్మీడియేటు చదివాక, 1927–29 కాలంలో మహారాజా కళాశాల, విజయనగరంలో బియ్యే ఫిజిక్సు చదివాడు. ఈ కాలంలోనే రచనా వ్యాసంగాన్ని సీరియస్సుగా మొదలుపెట్టాడు. బియ్యే చివరికి వచ్చేసరికి ఆయన నాస్తికునిగా మారిపోయాడు.

1929 లో కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో ఎం.ఎస్.సి ఫిజిక్సులో చేరాడు. 1930 లో కొకు తొలిరచన సినిమా ఓరియంటల్ వీక్లీలో ప్రచురితమైంది. ఆయన మొదటి కథ ప్రాణాధికం గృహలక్ష్మి మాసపత్రిక లో అగ్రస్థానం పొందింది. అంతర్జాతీయంగా అలుముకున్న ఆర్థిక సంక్షోభం కారణంగా ఎం.ఎస్.సి రెండో సంవత్సరం చదువు ఆగిపోయింది. 1931లో కొంతకాలం పాటు వరంగల్లు లో ఉండి పిల్లలకు ప్రైవేట్లు చెప్పారు. చక్రపాణి, పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రి, పిల్లలమర్రి సాంబశివరావులతో కలిసి యువ ప్రెస్సు స్థాపించి యువ పత్రికను ప్రారంభించాడు.

1939 లో భార్య పద్మావతి మరణించింది. 1940 – 42 మధ్య కాలంలో ఆంధ్ర పత్రిక లో పనిచేసాడు. ఆ కాలంలో జరుక్శాస్త్రి (జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి) ఆయనకు సహోద్యోగి. 1942 లో నాలుగు నెలల పాటు ఒక మెటలు కర్మాగారంలో పనిచేసాడు. 1942 జూలై నుండి 1943 జనవరి వరకు సిమ్లాలో జాతీయ యుద్ధ ప్రచారక సమితిలో కాపీరైటరుగా పనిచేసాడు. 1944లో ఒడిషా జయపూరులో ఇన్స్పెక్టరేట్ ఆఫ్ మెటల్ అండ్ స్టీల్లో ఆర్నెల్ల పాటు ఫోర్మనుగా పనిచేసాడు.

మొదటి భార్య చనిపోయాక రెండవ పెళ్ళి చేసుకొన్నాడు. రెండవ పెళ్ళి జరిగిన రెణ్ణెల్లకే భార్య అనారోగ్యంతో మరణించడంతో 1945 లో వరూధిని ని మూడవ పెళ్ళిచేసుకున్నాడు. 1948లో మూణ్ణెల్ల పాటు బొంబాయి ఎయిర్

ఇండియా కార్యాలయంలో ఎకౌంట్సుక్లర్కుగా పని చేశాడు. 1948లో ఆంధ్రపత్రిక దినపత్రికలో చేరి 1950-51 లో వారపత్రిక సంపాదకత్వం నిర్వహించాడు. అదే సంవత్సరం కినిమా వారపత్రిక సంపాదకత్వం కూడా నిర్వహించాడు. 1952, జనవరి 1 నుండి చనిపోయే వరకూ చందమామలో పనిచేసి ఆ పత్రిక అత్యున్నత స్థితికి రావటానికి ఎంతో కృషి సలిపాడు.

జగత్తులో స్థలము (space), కాలము (time) అనే రెండు కొలతలు ఉన్నట్టు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. జగత్తుకు ఈ రెండు కొలతలే కాకుండా బుద్ధి అనేది కొలతగా పనిచేస్తుంది అనే సిద్ధాంతాన్ని బుద్ధికొలత వాదం అనే పేరుతో ఇతడు ప్రతిపాదించాడు. ఈ ప్రతిపాదన అనేక చర్చలకు దారితీసింది.

- సాహిత్యం నుండి ప్రజల్నీ, రాజకీయాల నుండి సాహిత్యాన్నీ, ప్రజల నుండి రాజకీయాలనీ రక్షించే ప్రయత్నాలు చూస్తూంటే నాకు నవ్వొస్తుంది.
- నియంతల మీదా, నిరుద్యోగమ్మీదా, లాకౌట్ల మీదా, యుద్ధాల మీదా గొంతెత్తేందుకు కళాకారులకు హక్కు లేదు.., అది రాజకీయులకే ఉందనడం మూర్ఖత్వం. అణగదొక్కాలనుకునేవారే ఇలాంటి తలతిక్కవాదం చేస్తారు.
- ప్రకృతి రహస్యాలను వివరించలేనిది శాస్త్రం కాదు; జీవితంలోని కష్టాల్ని తీర్చలేనిది ఆవిష్కరణా కాదు; జీవితంలోని ప్రతీ కోణాన్ని చూపించలేనిది సాహిత్యమే కాదు
- మారుతున్న కాలానికి అనుగుణంగా సాహిత్యమూ మారాలి --- పాతకాలపు సాహిత్య పద్ధతులకే కట్టుబడి ఉండడమంటే మోసం చెయ్యడమే

కులం మిథ్య, మతం మిథ్య, ధనమొకటే నిజం (పేదవాడైన అగ్రకులస్తుని కంటే డబ్బున్న దళితునికే ఎక్కువ పేరు ఉంటుంది. ఈ వ్యవస్థని ఉద్దేశించి అన్న వాక్యం)

**రచనలు**

**నవలలు**

- వారసత్వం
- ఐశ్వర్యం
- ఎండమావులు
- అరుణోదయం
- జీవితం
- గడ్డు రోజులు
- అనుభవం
- సవతి తల్లి
- పంచకల్యాణి
- నీకేం కావాలి
- ప్రేమించిన మనిషి
- కురూపి మొదలైన రచనలు చేసి సాహిత్య ప్రపంచంలో సుస్థిర స్తానాన్ని సంపాదించారు .
- బ్రతుకు భయం
- బకాసుర
- గ్రహశకలం
- చదువు
- కులం లేని మనిషి
- సరితాదేవి డైరి
- సరోజ డైరి
- కొత్త అల్లుడు
- కొత్త కోడలు
- మారు పేర్లు
- తార
- తిమింగలం వేట

# నాయని సుబ్బారావు



మహేశ్వరి II B.Com (CA),
S.CH.VPMR ప్రభుత్వ డిగ్రీ కళాశాల రంపచోడవరం,
అల్లూరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -534198
మొబైల్: +91 99857 43188

**నాయని సుబ్బారావు** (అక్టోబర్ 29, 1899 – జూలై 8, 1978) తొలితరం తెలుగు భావకవి, భారత స్వాతంత్ర్యసమరయోధుడు.సుబ్బారావు అక్టోబర్ 29, 1899న ప్రకాశం జిల్లా పొదిలి పట్టణములో జన్మించాడు.

ఈయన రచనలలో ప్రముఖమైనది 1937లో రాసిన సౌభద్రుని ప్రణయ యాత్ర అనే ఆత్మ కథాత్మక కావ్యం. ఈయన మాతృగీతాలు (1939), వేదనా వాసుదేవము (1964), విషాద మోహనము (1970) అనే స్మృతి కావ్యాలూ, జన్మభూమి (1973) అనే మహాకావ్యమూ రాశాడు. వీరి సౌభద్రుని ప్రణయయాత్ర సుప్రసిద్ధం. తానే అర్జునుడు . తాను ప్రేమించిన మేనకోడలు సుభద్ర సరస మధుర కావ్యమిది. ఫలశ్రుతి, నిత్యక్రీడ మొదలైన ఖండికలు విశిష్టాలు. నాయని వారి మాతృ గీతాలు బాగా ప్రచారం పొందాయి.

సుబ్బారావు స్వాతంత్ర్యపోరాటములో సహాయనిరాకరణోద్యమములో పాల్గొన్నాడు. ప్రముఖ తెలుగు కవయిత్రి నాయని కృష్ణకుమారి ఈయన కూతురు. విశ్వనాథ సత్యనారాయణ, తన వేయి పడగలు నవలలో కిరీటీ పాత్రను నాయని సుబ్బారావు దృష్టిలో పెట్టుకునే చిత్రించారు.

1928 నుండి అధ్యాపక వృత్తిలో కొనసాగి 1955లో గుంటూరు జిల్లా, నరసరావుపేట పురపాలక ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ చేసిన సుబ్బారావు. 1958లో హైదరాబాదు నగరంలో నివాసమేర్పరచుకొని హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో ఆయా ప్రసారాలకు అవసరమయ్యే విషయాలను వ్రాసే పనిని చేపట్టాడు. ఎక్కువగా గ్రామస్థుల కార్యక్రమాలకు వ్రాస్తుండేవాడు. స్త్రీల కార్యక్రమాలు నడిపే న్యాపతి కామేశ్వరి కూడా సుబ్బారావుచే తన కార్యక్రమాలకు కవితలు, పద్యాలు, నాటికలు వ్రాయించుకునేది.

హైదరాబాదుకు వచ్చిన కొత్తలో వివిధ అంశాలపై వ్రాసిన 25 ఖండికలను భాగ్యనగర కోకిల అనే కావ్యంగా ప్రకటించాడు.

**కల్లలాడుకంటె కష్టంబు మఱిలేదు**
**కష్టమెపుడు కీడు( గలిగియుండు**
**ద్విజు(డననుట చూడ( ద్రిమ్మరితన మది**
**విశ్వదాభిరామ వినర వేమ!**
**కల్లలాడువాని గ్రామకర్త యెఱుంగు**
**సత్యమాడువాని స్వామి యెఱుంగు**
**బెక్కుతిండిపోతు( బెండ్లా మెఱుంగురా**
**విశ్వదాభిరామ వినర వేమ!**

# ప్రసిద్ధ తెలుగు కొటేషన్స్

సేకరణ



డా.గుండ్లూరు వెంకట రమణ ,తెలుగు శాఖాధ్యక్షులు
S.CH.VPMR ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణపవరం,
ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -534198
మొబైల్: +91 9000418264

''నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు నా ఇచ్ఛయే గాక నాకేటి వెఱపు'' దేవులపల్లి కృష్ణ శాస్త్రి

''కప్పివుంచితే కవిత్వం విప్పి చెబితే విమర్శ'' డా.సి.నారాయణరెడ్డి

''ఉదయం కానేకాదు అనుకోవడం నిరాశ ఉదయించి అట్లానే వుండాలనుకోవడం దురాశ'' కాళోజి

''గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్'' నన్నయ

''అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతినాపలేరు'' సుబ్బారావు పాణిగ్రాహి

''రాజే కింకరుడగు కింకరుడే రాజగు'' బలిజేపల్లి లక్ష్మీకాంతం

''వలపెరుంగక బ్రతికి కులికి మురిసేకన్న వలచి విఫలమ్మొంది విలపింపమేలురా'' బసవరాజు అప్పారావు

''నిఖిలలోకమెట్లు నిర్ణయించినగాని తిరుగులేదు విశ్వనరుడ నేను'' గుర్రం జాషువా

''అత్తవారిచ్చిన నీవు కోరగ వ్రాసి ఇచ్చినాను'' కాళ్ళకూరినారాయణరావు

''గాయపడిన కవి గుండెల్లో వ్రాయబడని కావ్యాలెన్నో'' దాశరధి

''ప్రజకు రక్షలేదు పత్రికలేనిచో'' నార్ల వెంకటేశ్వర రావు

''బావా, ఎప్పుడు వచ్చితీవు'' తిరుపతి వెంకట కవులు

''తాంబూలాలిచ్చేశాను, తన్నుకు చావండి'' గురజాడ

''మాకొద్దీ తెల్ల దొరతనము'' గరిమెళ్ళ సత్యనారాయణ

''పరమేశా గంగ విడుము పార్వతి చాలున్'' శ్రీనాథుడు

''ఇందు గలడందు లేడని సందేహము వలదు... ఎందెందు వెదకిచూచిన అందందే గలడు'' పోతన

''నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా తోడబుట్టిన రుణం తీర్చుకుంటనే చెల్లెమ్మా'' గద్దర్

''తాజ్మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవ్వరు''శ్రీ శ్రీ

''చిరునవ్వుల వరమిస్తావా చితినుంచి లేచొస్తాను మరుజన్మకు మాటిస్తావా ఈ క్షణమే మరణిస్తాను'' వెన్నలకంటి

''రావోయి బంగారి మావా నీతోటి రాహస్యమొకటున్నదోయీ''కొనకళ్ల వెంకటరత్నం

''వనిత తనంత తా వలచివచ్చిన చుల్కన కాదె యేరికిన్''అల్లసాని పెద్దన

''ఏ గతి రచియించిరేని సమకాలము వారలు మెచ్చరేగదా?'' చేమకూరి వేంకటకవి

''ఎందరో మహానుభావులు అందరికీ వందనములు'' త్యాగయ్య

''రాజుల్ మత్తులు, వారిసేవ నరకప్రాయంబు......''ధూర్జటి

''ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తురు''బద్దెన

''భూమినాదియనిన భూమి ఫక్కున నవ్వు దానహీను జూచి ధనము నవ్వు'' వేమన

''నను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లీ'' కంచర్ల గోపన్న

''పల్లెటూరి పిల్లగాడా పసులగాసే మొనగాడా'' సుద్దాల హనుమంతు

''నువ్వు ఎక్కదలచుకున్న రైలు ఎప్పుడూ ఒక జీవితకాలం లేటు'' ఆరుద్ర

''తల్లి ఒక్కతె మనకు తెలుగోడా సవతిబిడ్డల పోరు మనకేలా'' వేముల శ్రీ కృష్ణ

''వీరగంధము తెచ్చినారము, వీరుడెవ్వడొ తెల్పుడీ'' త్రిపురనేని రామస్వామి

''మాదీ స్వతంత్రదేశం మాదీ స్వతంత్ర జాతి'' బాలాంత్రపు రజనీ కాంతరావు

''ఉప్పొంగిపోయింది గోదావరీ తాను తెప్పున్న ఎగిసింది గోదావరీ'' అడవి బాపిరాజు

''కూర్చుండ మా యింట కురిచీలు లేవు''కరుణశ్రీ

''ఊరు మనదిరా ఈ వాడ మనదిరా పల్లె మనదిరా ప్రతి పనికి మనమురా నడుమ దొర ఏందిరో వాని దూకుడేందిరో'' గుడ అంజయ్య

''తను శవమై –ఒకరికి వశమై తనువు పుండై–ఒకరికి పండై ఎప్పుడూ ఎడారై–ఎందరికో ఒయాసిస్సై'' అలిసెట్టి ప్రభాకర్

''మేం పాలిచ్చి పెంచిన జనంలో సగమే మమ్మల్ని విభజించి పాలిస్తోంది'' సావిత్రి

''నేను పుట్టకముందే దేశద్రోహుల జాబితాలో నమోదై వుంది నా పేరు'' ఖాదర్ మొహియుద్దీన్

''నా దేశాన్ని గూర్చి పాడలేను నీ ఆదేశాన్ని మన్నించలేను–బాలగంగాధర తిలక్

''ఎక్కువ కులజుడైన హీనకులజుడైన నిక్కమెరిగిన మహానిత్యుడే ఘనుడు'' అన్నమయ్య

''ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాససంత్రస్తులై'' ఏనుగు లక్ష్మణ కవి

''అమ్మదొంగా నిన్ను చూడకుంటే నాకు బెంగ'' పాలగుమ్మి విశ్వనాథం

'క్రిష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ ప్రపంచపు బాధ అంతా శ్రీశ్రీ బాధ– చలం

''వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి అయినా, గిన్నెలన్నిటిపైనా మా నాన్న పేరే''విమల

''గుండె గొంతుకలోన కొట్లాడుతాది కూకుండనీదురా కూసింతసేపు'' నండూరి సుబ్బారావు

''మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు మచ్చుకైనా కానరాడు మానవత్వం ఉన్నవాడు'' అందెశ్రీ

''చెరువులో దూకనా చెరువయ్యిపోదునా ఉరిపోసుకొందునా ఉరితాడు అవుదునా''చెరబండరాజు

'ఎంత చక్కనిదోయి ఈ తెలుగుతోట! ఎంత పరిమళమోయి ఈ తోటపూలు!' కందుకూరి రామభద్రరావు

"నాగేటి చాల్లల్ల నా తెలంగాణ నవ్వేటి బతుకుల్ల నా తెలంగాణ"నందిని సిధారెడ్డి

''రాతిబొమ్మల్లోన కొలువైన శివుడా రక్తబంధం విలువ నీవు ఎరుగవురా''మిట్టపల్లి సురేందర్


"తెలుగదేలయన్న దేశంబు తెలుగేను తెలుగు వల్లభుండ.........దేశభాషలందు తెలుగు లెస్స" (శ్రీకృష్ణదేవరాయలు)

**తెలుగు సాహిత్యంలో ప్రముఖ కవుల రచయితల ముఖ్యమైన తుటాల్లాంటి మాటల్ని ఇక్కడ పొందుపర్చడమైనది.**









కొడవటిగంటి కుటుంబరావు